# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 29 ❖ Issue - 1 ❖ November 2021



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™


*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068


EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


**Volume-29 Issue-1**
**November 2021**


*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*


The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.




*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com


*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*

**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం: దీపసుందరి
చిత్రకారుడు: వడ్డాది పాపయ్య




అంబరాన్నంటిన తానా బతుకమ్మ సంబరాలు
16

విద్యార్థులకు తానా తోడ్పాటు
15



Next Generation Kids lead TANA's Community Service
22





తానా పాఠశాల పుస్తకాల పంపిణీ
18



Donation of Rice Bags to Tribals
24



Wholistic Development
28

Donation of Medical Equipment
26



Cleveland Cricket Event 2021
30




## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
Immigration Seminar ... 23
TANA Artificially Intelligence Bootcamp ... 23

కథ
శ్రీదేవమ్మగారి మామిడితోరణాలు
- పొత్తూరి విజయలక్ష్మి ... 32
వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
మంచుపల్లకీ ... 40
కొసరి పాటల కొసరాజు
- చంద్రహాస్ ... 48
ఆయనొక్కరే కాపాడాలి!
- శ్రీ అట్లూరి & జలపతి ... 58



## సంపాదకీయం

**తా**నాపత్రిక పాఠకులకి దీపావళి శుభాకాంక్షలు!

నిజానికి దసరా శుభాకాంక్షలు చెప్పాలి. మా పత్రిక ప్రతీ నెలా రెండో వారంలోనే వస్తోంది. అయినా శుభాకాంక్షలు చెప్పడానికి పండగలే అవసరం లేదు. ఇప్పుడున్న పండగలన్నీ డిజిటల్ పండగలే; హ్యాపీ పండగలే. దాదాపు రెండేళ్లుగా కరోనా పేరు చెప్పి అన్నీ మూసుకుపోయాయి. ఇప్పుడిప్పుడే కాస్త తెరిపిన పడుతున్నాం. అయినా అందరూ కరోనా నిబంధనలు పాటించాల్సిందే.

ప్రముఖ రచయిత, దర్శకులు వంశీ తన పాతిక సినిమాల అనుభవాలు, జ్ఞాపకాలు 'ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి' అంటూ రాస్తున్నారు. ఆ జ్ఞాపకాలను తానా పత్రికలో ప్రచురించడానికి అంగీకరించారు. ఆయనకి తానా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు.

ఇంతవరకూ వంశీ పాలమారిన జ్ఞాపకాలు కొన్ని ప్రచురించాము.

ఒక్కప్పుడు 'చందమామ' అభిమాన పిల్లల పత్రిక. పిల్లలనే కాదు, పెద్దవారిని అంతేలా ఆకర్షించేది. చందమామ పుస్తకం పేరు చెప్పగానే మనసులే ఠక్కున మెదిలేవి రంగు రంగుల ముఖచిత్రాలు. వాటి సృష్టికర్త వడ్డాది పాపయ్య. చిత్రకళతో ఎన్నో తరాలని కనువిందు చేసిన చిత్రాలు వడ్డాది పాపయ్యవి. ఈ ఏడు ఆయన శత జయంతి వేడుకలు. ఆయన వేసిన చిత్రమే ఈసారి తానపత్రిక ముఖపత్రాన్ని అలంకరించింది.

కేవలం సినిమావారినే కాదు; కళలనీ, కళాకారుల్నీ, సాహిత్యకారుల్నీ గుర్తుచేసుకోవాల్సిన అవసరం వుంది. ఎందుకంటే ఏ సంస్కృతికైనా కళలే చిహ్నాలు. వాటిని కాపాడుకుంటేనే సంస్కృతి ముందు తరాలకి అందించగలుగుతాం.

ఎప్పటిలాగే ఈ పత్రికలోని శీర్షికలు చదివి మీ అభిప్రాయాలు పంచుకుంటారని ఆశిస్తూ...

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**



# President's Message

**ANJAIAH CHOWDARY LAVU**
*President - 2021-23*

తానాపత్రిక పాఠకులకీ, కార్యవర్గానికీ, సభ్యులకీ అందరికీ దీపావళి శుభాకాంక్షలు.

మన సంస్కృతిలో పండగల ప్రాముఖ్యత అందరికీ తెలుసున్నదే. ఒకే పండగని వివిధ ప్రాంతాల్లో ఒక్కో ప్రత్యేకతతో జరుపుకుంటారు.

ఈ దసరా వేడుకల పరంపరలో - న్యూయార్క్ టైమ్ స్క్వేర్ దగ్గర బతుకమ్మ మహోత్సవం నభూతో నభవిష్యతి అన్నట్లుగా తానా నిర్వహించింది.

ఇది తానా చరితలోనే ఒక మైలురాయి వంటి సందర్భం.

దసరా, దీపావళి పండగల సందర్భంగా శ్రీ గరికపాటి వారి ప్రవచనాలు కూడా ప్రారంభించాము.

ఈ దసరా సందర్భంగానే తెలుగుభాషని సుసంపన్నం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో 'తానా పుస్తక మహోద్యమం' అనే ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. మన స్నేహితులకీ, బంధువులకీ పుస్తకాలు ఇచ్చి పుచ్చుకునే పరంపరగా ఇది కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా తెలుగు భాషా, సాహిత్యాలమీద మరింత అభిరుచి కలిగించాలన్నదే మా ఉద్దేశ్యం. ఇది దసరా నుండి సంక్రాంతి వరకూ సాగుతుంది. అందరూ పాల్గొని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను.

ఈ కార్యక్రమం ఆంధ్రా, తెలంగాణాల్లో కూడా ప్రారంభించాము.

ఎప్పటిలాగే తానా సేవా కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తూనే ఉన్నాము. సెయింట్ లూయిస్ నగరంలో దసరా ఉత్సవాలు జరిగాయి. వచ్చే నెలలో ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం సంస్మరణ సందర్భంగా ఒక కార్యక్రమాన్ని కూడా నిర్వహించబోతున్నాము.

ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడి ప్రకారం – **Eco Friendly Healthy Life Style** వంటి కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి.

ఇవి కాకుండా తానా కళాశాల ద్వారా తిరుపతిలోని పద్మావతీ విశ్వ విద్యాలయం వారు సంగీతము, నాట్యములలో సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించి సుమారు 400 మందికి ప్రశంసాపత్రాలు అందించారు.

తానా పాఠశాలలో ఎంతోమంది కొత్త విద్యార్థులు ప్రవేశం తీసుకున్నారు.

తానా టీమ్ స్క్వేర్ ఆధ్వర్యంలో **Catastrophic Incidents** పేరున తెలుగు రాష్ట్రాలలో అనేకమందికి సాయం చేస్తున్నాము.

డల్లాస్ నగరంలో **Faith Pharmacy** వారితో కలిసి అయిదు నుండి పదకొండేళ్ల వయసులోపు పిల్లలకి కరోనా వ్యాక్సిన్ ఇచ్చే ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నాము.

మేము తలపెట్టే ఎన్నో కార్యక్రమాలలో ఎంతోమంది తెలుగువారు పాల్గొని విజయవంతం చేసారు; చేస్తున్నారు. అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు.

మరలా వచ్చేనెల కలుసుకుందాం.

అమెరికాలోని తెలుగు వారందరికీ దీపావళి శుభాకాంక్షలు.

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*




**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ______________________ Phone: ______________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: __________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# Vadilal
Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.






Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# TANA FOUNDATION

*"To Share, To Care and to Serve the Needy"*

## విద్యార్థులకు తానా తోడ్పాటు

తానా ఫౌండేషన్ చైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, తానా ప్రెసిడెంట్ అంజయ్యచౌదరి లావు, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని ఆధ్వర్యంలో మూడవ విడతలో విజయవాడలో గ్రామీణ ప్రతిభగల నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థిని మందలపు శ్రీఅన్నపూర్ణకు దాతలు సుబ్రమణ్యం వారనాసి, రాజా కసుకుర్తిగారి సహకారంతో అక్టోబర్ 24న లాప్‌టాప్ అందజేశారు.







అదేవిధంగా తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని ఆధ్వర్యంలో మూడో విడతలో హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ విద్యార్థిని హరితంజనకు దాతలు రమణ అన్నె, రాజా కసుకుర్తి సహకారంతో అక్టోబర్ 25న లాప్‌టాప్ ఇవ్వడం జరిగింది.


ప్రతిభగల, వెనుకబడిన విద్యార్థులకేగాక మానసిక, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను కూడా ప్రోత్సహిస్తూ తానా తమ వంతు సహకారాన్ని అందిస్తోంది. ❁

# అంబరాన్నంటిన 'తానా' బతుకమ్మ సంబరాలు



న్యూయార్క్‌లో అక్టోబర్ 16న ఉత్తర అమెరికా తెలుగు సంఘం-తానా ఆధ్వర్యంలో నిర్వహించిన బంగారు బ్రతుకమ్మ మునుపెన్నడూ జరగని ఒక చారిత్రాత్మక ఘట్టంగా విశ్వావేదికపై నిలిచింది. ప్రముఖమైన మన తెలుగు పండగను మొట్టమొదటి సారి ప్రపంచవ్యాప్తంగా విశ్వవేదికపై ఘనంగా నిర్వహించిన ఘనతని తానా సొంతం చేసుకుంది. ఇసుకేస్తే రాలనంత జనంతో తిరుగాడే టైమ్ స్క్వేర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదిక పై 20 అడుగులలో తీర్చిదిద్దిన బ్రతుకమ్మ, అంబరాలు తాకుతూ సగర్వంగా నిలిచి సంబరాలు చేసుకుంది. విశ్వవేదికపై మొట్టమొదటిసారిగా ఒక తెలుగు ఈవెంట్ అందునా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం తెలుగువారం దరూ గర్వించదగిన విషయం. లార్జర్ దాన్ లైఫ్ రేంజిలో విశ్వనగరంలో ఏర్పాటుచేసిన 20 అడుగుల బంగారు బతుకమ్మ చరిత్రపుటల్లో నిలుస్తుంది.

400కు పైగా తెలుగువారు న్యూయార్క్, న్యూజర్సీ, కనెక్టికట్‌లతో పాటు అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి న్యూయార్క్ చేరుకున్నారు. క్షేమాన్ని, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో ఆడపడుచులు తాము తయారు చేసిన బతుకమ్మలతో, కుటుంబసభ్యులతో కలిసి వేడుకలో పాల్గొన్నారు.



సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేడుకలను తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ పండగను విశ్వవేదిక మీద జరుపుకోడం గర్వంగా ఉందని, మన తెలుగుజాతి సంస్కృతిని ప్రపంచానికి తెలియజేశామన్నారు. తెలుగువారందరికి సమాచారం అందించి వారందరిని సమన్వయపరిచి ఈ ఉత్సవం విజయవంతం చేయటంలో కీలకపాత్ర వహించిన తానా కల్చరల్ కో-ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల కృషిని అభినందించారు.

తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు టైమ్ స్క్వేర్‌ని వైవిధ్యభరితమైన పూలవనంగా మార్చాయి. ఈ



సందర్భంగా జయశేఖర్ మాట్లాడుతూ మన సంప్రదాయంలో దేవుళ్లని పూలతో పూజించే మనం, ఈ పండగకి మాత్రం పూలనే దేవుళ్లుగా చేసి పూజించటంలోని విశిష్టతను తెలియజేశారు. ప్రెసిడెంట్ ఎలెక్ట్ నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ తానా వినూత్నమైన కార్యక్రమాలు చేస్తుంది అన్న తమ మాటని ఋజువు చేసుకుంటూ ఇంకా సంస్థ ప్రతిష్టని పెంచే కార్యక్రమాలు చేపడతామన్నారు. అమెరికాలోని వివిధ నగరాల నుండి విచ్చేసిన సంస్థ సెక్రెటరీ సతీష్‌కుమార్ వేమూరి, కోశాధికారి అశోక్ కొల్లాలతోబాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, బోర్డు ఆఫ్ ట్రస్టీలు, ఫౌండేషన్ ట్రస్టీలు ఈ పండగ తెలుగువారి సంప్రదాయాలని ప్రపంచానికి చాటిచెప్తుంది అన్నారు.

ఈ కార్యక్రమాన్ని న్యూయార్క్, న్యూజెర్సీ, కనెక్టికట్ జట్లు సమన్వయం చేశాయి. 20 అడుగుల బతుకమ్మని పేర్చడానికి కృషి చేసిన న్యూజెర్సీ BOD లక్ష్మి దేవినేనిని అభినందించారు. బ్రూక్లీన్ బరో ప్రెసిడెంట్ ఆఫీసు ప్రతినిధిగా విచ్చేసిన దక్షిణ ఆసియా విషయాల డైరెక్టర్ దిలీప్ చౌహాన్, తెలుగు సంస్కృతిని చాటి సేవ చేస్తున్న తానాకి మేయర్ ద్వారా జారీ చేయబడిన అభినందన పత్రాన్ని అందించారు. న్యూజెర్సీ యుటిలిటీస్ కమిషనర్ చివుకుల ఉపేంద్ర తానా కృషిని అభినందించి తెలుగువారికి ఎలాంటి అవసరాలున్నా తాము అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు.

వివిధ తెలుగు సంఘాల ప్రతినిధులు కూడా హాజరై తానా చేసిన ఈ బృహత్కార్యక్రమాన్ని ప్రశంసించారు. వేదిక పరిసరాలలో ఎటు చూసినా రంగు రంగుల పూలు, పూలతో పోటీపడుతూ పట్టు చీరలలో వెలిగిపోతూ, సాంప్రదాయంబద్ధమైన అలంకారాలతో తెలుగుదానం ఉట్టి పడుతున్న తెలుగు ఆడపడుచుల ఉత్సాహభరితమైన బతుకమ్మ పాటలు, నృత్యాలతో టైమ్ స్క్వేర్ తెలుగు రాష్ట్రాలలో జరిగే వేడుకలను మరపించింది. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన సభ్యులు సంప్రదాయ నృత్యాలు, మహిషాసురమర్ధిని నృత్యరూపకం, చిన్నారుల జానపద నృత్యాలను ప్రదర్శించి ఆహూతులని ఆనందింపజేశారు. కార్యవర్గం ఆహూతులకు తెలుగు వంటకాలతో కమ్మని విందు అందించారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా సభ్యులంతా పెద్ద సంఖ్యలో హాజరై ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని లైవ్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేసిన టీవీ9కి తానా నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి మహా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి వారాల తరబడి కృషి చేసిన వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు.

# తానా పాఠశాల పుస్తకాల పంపిణీ




డల్లాస్ రీజియన్‌లో తానా పాఠశాల వారి పుస్తకాల పంపిణీ కార్యక్రమం స్థానిక రీజనల్ కోఆర్డినేటర్ సతీష్ కొమ్మన ఆధ్వర్యంలో జరిగింది.

అక్టోబర్ రెండవ తేదీన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు తానా కార్యవర్గంసభ్యులు విచ్చేశారు. తానా అధ్యక్షులు అంజయ్యచౌదరి లావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్న అందిస్తానని సభాముఖంగా తెలియజేశారు. చిన్నారులందరూ తెలుగు చక్కగా నేర్చుకొని మీ బంధువులతో మాట్లాడి, వారి ఆధరాభిమానాలు పొందాలని సూచించారు.

తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి మాట్లాడుతూ తెలుగుభాష అంటే తనకు చాలా ఇష్టమని, అందుకే పాఠశాల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ మందికి తెలుగు బోధించడానికి విశేషమైన కృషి చేస్తున్నామని తెలియజేశారు.

తానా ప్రెసిడెంట్ ఎలెక్ట్ నిరంజన్ శృంగవరపు ప్రస్తుతం తానా పాఠశాల కోసం ప్రతి ఒక్కరూ ఎంతో సహకరిస్తున్నారు. నేను కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

పాఠశాల ఛైర్మన్ నాగరాజు నలజుల పాఠశాల రిజిస్ట్రేషన్స్‌కి తానా, పాఠశాల కార్యవర్గాలు, టీచర్లు ఎంతగానో కృషి చేస్తున్నారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో పాఠశాలను అత్యున్నత స్థితికి తీసుకువెళ్లడమే తన లక్ష్యం అని అన్నారు.

అంకితభావంతో పాఠశాల కోసం పనిచేస్తున్న అందరిని హరీష్ కోయ ప్రశంసించారు. ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ పాఠశాల చేపట్టే కార్యక్రమాలకు తన సహాయం ఉంటుందని తెలిపారు.

డల్లాస్‌లో పాఠశాల మరియు కళాశాల కార్యక్రమాలు విజయవంతం అయినందుకు తానా బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు మురళీ వెన్నం, జనార్ధన్ నిమ్మలపూడి, తానా ఫౌండేషన్ ట్రస్టీ విద్య గారపాటి, కౌన్సిలర్ ఎట్ లార్జ్ లోకేష్ నాయుడు, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ హితేష్ వడ్లమూడి మరియు కళాశాల ఛైర్మన్ రాజేష్ అడుసుమల్లి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

లక్ష్మీ పాలేటి, పరమేష్ దేవినేని, లెనిన్ తుళ్లూరి, సాంబ దొడ్డా, రజని మారం, రామ్ మొదలైనవారు









ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములమైనందుకు తమకెంతో సంతోషంగా ఉందని, పాఠశాల కోసం మెరుగైన సేవలు అందించడానికి మేమెప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి సహకరించిన వారికి సతీష్ కొమ్మన, లోకేష్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.


ఈ కార్యక్రమంలో తానా మరియు పాఠశాల కార్యవర్గాలు, టీచర్లు, తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొన్నారు. ❋






Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం


Telugu Association of North America


Telugu Association of North America
మన తెలు
పిల్లల కోసం
స్వాగతం

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner | DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# NEXT GENERATION KIDS LEAD TANA'S COMMUNITY SERVICE

Telugu Association of North America (TANA) is always a front runner when it comes to community service. One such event happened at the Mid-Ohio foodbank on October 30, 2021. But there is a difference compared to other community service events by TANA and that is getting next-generation kids involved. Young kids Rishi Samineni (10th Grade) and Aman Velamarthy (9th Grade) took the initiative to serve at the Mid-Ohio foodbank.








TANA team from Columbus, Ohio appreciates Ravi Samineni, Raja Kasukurthi, Srikanth Munagala, Satya Pallam Raju Bandaru, Srini Yalavarthi, Siva Chava, Prasad Kandru, Ramesh Medikonda, Eswar Gudaru, Vamsi Krishna Madduluri, Chandra Rayala, Phani Sadineni, Vamsi Krishna Nuthi, Ravi Chandra Vadlamudi, Rishi Samineni, Vikranth Kodali, Janaki Velamarthy, Praveen Ankam, Venu Chava, Srikanth Munagala, and Satya Bandaru for this excellent service activity.



# IMMIGRATION SEMINAR





Conducted TANA 4th quarter Immigration Seminar regarding current travel restrictions and Non Immigration visas issues on October 23rd was success with reputed Immigration attorney Ms. Janetha Kancharla.

TANA Presdient Anjaiah Chowdary Lavu gave his support and kickoff words about seminar and TANA services successfully doing his tenure.

Ms. Janetha answered all participants questions.

Thank you for you attending program Uma Katika, Lakshmi Devineni, Vidya Garapati, Ravi Samineni, Kalarani Kakarla.

Thank you Raja Kasukurthi your help and support of this event.

## *TANA Artificial Intelligence Bootcamp 2021*

TANA is proudly presenting - Applied Artificial Intelligence (AI) Bootcamp 2021 on December 18 & 19, 2021 from 9:00 AM to 4:00 PM PDT via Zoom. This adult session will teach AI applied in Data Science and Digital Transformation and includes a hands-on session, which will be based on real-life industry use cases. The AI Project will be based on AWS, Google Cloud, & SAP Platform, all well known platforms, and will help you gain on-the-job learning experience. This workshop is taught by Mr.Jothi Periyasamy, a co-founder and chief AI Architect at Deep Sphere.AI, and an established expert in the field.

Want to be involved in the rising AI field? Here is the registration link:

**www.tana.org/bootcamp**



# DONATION OF RICE BAGS TO COVID AFFECTED TRIBALS

The Tribals of Gunnathotavalasa and Indiramma Colony, do odd jobs and barely make any money and are often deprived of the most basic necessities. They are now even more affected due to the Pandemic.

On behalf of TANA - Telugu Association of North America, 25 kg rice bags have been donated to the COVID affected needy Tribals of Vizianagaram district. Thank you Reddy Raja Gopala Naidu garu of Abhimani Charitable Trust for identifying the Tribals' needs and carrying on the donation.

Thank you TANA President Anjaiah Chowdary Lavu, Niranjan Srungavarapu TANA Executive Vice President, TANA Foundation Chairman Venkata Yarlagadda, Capital Area RVP Srinivas Vuyyuru for always encouraging.

Donor for this Donation: Bindu Tadivaka.










*Commercial complex leased to an Educational Institution located at MG Road is For Sale.*

*The complex contains 43,000 square feet on three floors. The monthly rent is $350,000.00 rs which will be increasing next year."The tenant will vacate in one year if desired. The property includes two acres of land with adequate parking and in a prestigious upcoming neighborhood. "The offering price is $15 million USA dollars. We will provide a mortgage to the qualified buyer with 30% down. The real estate taxes are $61,000.00 rs."The property was built in 1996 and in excellent condition."*

*"Interested parties please contact:*

**PRASAD MEDEPALLI**

(201) 364-7551. or email me at: vasanta07@gmail.com

# Donation of Medical Equipment To Treat the Underprivileged

On behalf of TANA - Telugu Association of North America, medical equipment has been donated to a FREE Medical Clinic in Guntur, in order to help the Doctors effectively treat the deprived patients.

The downtrodden in Pragathi Nagar of Guntur, have been suffering from COVID and Dengue and the area registered several deaths in the recent past. To help them with their health conditions, We Are With You Charitable Trust (Young Engineers) in association with Sparsha



(Young Doctors), started a FREE medical clinic in Pragathi Nagar. The medical equipment donated by TANA, can help the Doctors treat the deprived patients, improve their health conditions and prevent serious illnesses.





Thank you Ayyappa Siginam of We Are With You Charitable Trust for planning and organizing this event.

Thank you TANA President Anjaiah Chowdary Lavu, Niranjan Srungavarapu TANA Executive Vice President, TANA Foundation Chairman Venkata Yarlagadda and Capital Area RVP Srinivas Vuyyuru for always encouraging.

Donor: Bindu Tadivaka. ❁






# WHOLISTIC DEVELOPMENT

## *Three-Part Summary to Beginner Fitness*

TANA completed 'Wholistic Development - Three-Part Summary to Beginner Fitness' on October 23rd, 2021. TANA members and health enthusiasts attended the three-part series to help improve overall well-being and fitness.


Event organizers Sunil Koganti, Mid-Atlantic RC, and Raju Kasukurthi, Community Services Coordinator thanked the attendees along with Suresh Peela & Phani Kantheti for coordinating the event. The team is appreciative of TANA President and the entire TANA Leadership for their extended support and help in making this event a success.


TANA President Lavu Anjaiah Chowdary stressed the need to continue TANA signatures programs as well as initiate events geared more towards wellness and fitness awareness. Anjaiah garu thanked the certified fitness trainer and nutritionist Alex L. for coming forward to share and educate the Telugu community.


The first session covered beginner exercises and covered simple workouts for Weight loss and Muscle Strengthening. Alex explained how successful application of exercise can help lower chances of developing: Heart Disease, Diabetes, Arthritis, and Mental Health Issues.


The second session briefly covered the root nutritional causes for many of the common ailments that trouble the community and how practical modifications of many traditional Indian foods can easily be modified with ingredients for fitness benefits.

The last session helped bring awareness to many of the ill health, stress, and posture effects that current mobile technology and social media use have caused. Solutions discussed included practical implementation of correct posture, office ergonomics, technology use control, and the importance of regular breaks in maintaining proper life rhythm and harmony.

















*Please watch the recordings on TANA YouTube Channel*
*in case you missed these useful sessions.*

**https://youtu.be/9uJ0-fTONuw - Beginner Challenges/ Solutions for Physical Exercise**

**https://youtu.be/oczgYb-1X4E - Introduction to Indian Fitness Cuisine**

**https://youtu.be/nt817RmrLow - Posture Correction, Stress Management & Continue Motivation**

# Cleveland, OH Valley Cricket Event 2021




TANA Ohio Valley conducted the 1st ever TANA Cricket Tournament 2021 in the Cleveland area with extraordinary support from All TANA members, Local friends & Families and local cricket teams.

TANA Ohio valley is lucky to have great volunteers who worked to make this Cricket Tournament successful.

Thank you all for your help and support to make this event a big success taking it to the next level within a short period of time.

Total 16 teams participated including 12 men's, 2 women teams & 2 kids teams participated, well planned by Kranthi-SACC, Saleem- TANA Sports coordinator, Siddu- Youth National Chair and Venu Chava - TANA Sports National Co-chair we were able to finish all the games by 11:00 pm on 26th Sep, Sunday 2021.

Thank you Laura Holman, Sports Director and Ed Poremba, Sports Coordinator, Aurora City for providing wonderful Fields for TANA Cricket Tournament.

A Big Applause to Columbus Women's team for sharing winning prize money with runner up team, Hats off to you All, The True STAR MAHILA's.

TANA Ohio Valley Special thanks to All umpires & Scorers for spending your valuable time throughout the day.

Thank you TANA Cleveland Team - Ashok Kolla-Treasurer, Ravi Vadlamudi (Nani)- Regional Representative, Rama Rao Panguluri, Durga Prasad Chettibakthuni - Backpack Co-chair, Sarat Kommineni- Matrimony Co-chair, Naresh Boddu- Regional Agricultural Coordinator, Naveen Mandepudi- Balostavam Co-chair, Saleem- Sports










Coordinator, Sandeep Guntupalli- Youth Coordinator.

Thank you Sri Atluri, TANA Print media and Sai Avinash for driving all the way from Pittsburgh, PA for this event.


Thank you Ravi Samineni- TANA Foundation Trustee for coordinating with Columbus Women's Team and driving them all the way to Cleveland.

Thanks to TANA Leadership, President Anjaiah Chowdary Lavu, Sports Coordinator, Shashank Yarlagadda, President Elect, Niranjan Srungavarapu, Secretary, Sateesh Vemuri, Treasurer, Ashok Kolla and TANA Ohio Valley team for your support and guidance.

Once Again, we thank each and everyone including players, umpires, scorers, kids and their parents, Cleveland contributors, Villas of Bertram community, and Visitors, who were part of this great event.



కథ



* పొత్తూరి విజయలక్ష్మి

# శ్రీదేవమ్మగారి మామిడితోరణాలు





హాస్యరచనకు మారుపేరు పొత్తూరి విజయలక్ష్మి దాదాపు *250* కథలు, *14* నవలలు రచించారు. వీరి మొదటి నవల 'ప్రేమలేఖ' జంధ్యాల దర్శకత్వంలో 'శ్రీవారికి ప్రేమలేఖ' పేరుతో సినిమాగా రూపొందింది. పదమూడు కథాసంపుటాలు ప్రచురించారు. నివాసం హైదరాబాదు.

శ్రీదేవమ్మగారి విషయంలో ఏం చెయ్యాలా అని తలకాయలు బద్దలుగొట్టుకుంటున్న తరుణంలో దేవుడు పంపించినట్లు వెతుక్కుంటూ వచ్చింది సౌభాగ్య.

శ్రీదేవమ్మగారికి డెబ్బై దాటాయి. ఆవిడ భర్త హయాంలో కట్టిన పెద్ద ఇల్లు ఉంది. ఆయన పోయాడు. ఆవిడ కొడుకులిద్దరూ, కూతురు కూడా ఆ ఇంట్లోనే ఉంటున్నారు. అందరికీ ఆవిడంటే ఎనలేని భక్తీ గౌరవమూ.

ఆవిడ ఆరోగ్యంలో తేడా వచ్చింది. మతి మరుపు. తలాతోకా లేని పనులు చెయ్యడం మొదలు పెట్టింది. డాక్టర్లు చూసి మేమేం చెయ్యలేం అని చేతు లెత్తేశారు.

పిల్లలు నైట్‌షో సినిమాకి వెళ్లొచ్చేసరికి శ్రీదేవమ్మ నిద్రలేచి కాఫీ డికాషను వేసేసి, పెద్ద సౌండ్‌తో వేంకటేశ్వర సుప్రభాతం పెట్టేసి, గుమ్మం పెరడు బర్రు బర్రుమని చిమ్మి ముగ్గులేస్తూ వుండేది. అదేమిటీ ఇంకా ఇప్పుడే పన్నెండు దాటింది, ఏవిటిదంతా అంటే ఆవిడకి కోపం వచ్చేది.

నెల సరుకులు తెచ్చిన మర్నాడే అర్ధరాత్రి పూట వంటింట్లోకి వెళ్లి అయిదు కిలోల పిండి తడిపి పెట్టింది ఓరోజు. అదేవిటమ్మా అంటే- "చిట్టిగాడి ఒడుగు ముహూర్తాలు పెట్టేశారు. అప్పడాలు ఒత్తద్దా?" అంది.

ఆవిడని కాపాడుకోడం, ఆవిడ మాటలు వినడం ఇంట్లోనివారికి శక్తికి మించిన పని అయిపో యింది. ఆవిడ వెంటే వుండే మనిషి కోసం వెతక సాగారు.

ఆ సమయంలో ఆ వార్త ఎవరి ద్వారానో విని వెతుక్కుంటూ వచ్చింది సౌభాగ్య. ఆవిడ వయసు యాభై. ఊళ్లో వున్నదంతా ఊడ్చుకుపోయింది. ఆవిడకో కొడుకున్నాడు. పేరు ఆనంద్. పేరు ఆనందే గానీ వాడివల్ల తల్లికి వీసమంత ఆనందం లేదు, సరికదా తలనొప్పి. డిగ్రీ దాకా చదివాడు. ఉద్యోగంలో చేరను, వ్యాపారం చెయ్యను అని కుండబద్దలుకొట్టి చెప్పాడు.

సినిమారంగంలోగానీ, టీవీ రంగంలోగానీ ప్రవేశించి పెద్దవాడైపోవాలని ఆశ. అప్పుడెప్పుడో ఎవరో జ్యోతిష్యుడు ఇతని హస్తం చూసి అదృష్టరేఖ జెర్రి గొడ్డులా వుంది, పైకొస్తావు అన్నాడుట. దాంతో మరింత నమ్మకం ఏర్పడింది. హైదరాబాద్‌లో అతనికి కొంతమంది మిత్రులున్నారు. వాళ్లు ఇంకా ప్రయత్నాల దశలోనే వున్నారు. హైదరాబాద్‌కీ తమ ఊరికీ తిరుగుతూ అవకాశంకోసం ప్రయత్నిస్తున్నాడు ఆనంద్.

అటువంటి పరిస్థితుతుల్లో వసతి, భోజనం ఉచితం, అదీగాక కొంత జీతం కూడా ఇస్తాం అని శ్రీదేవమ్మగారి పిల్లలు వెతకడం, వారికీ వీరికీ ఏదో బీరకాయ పీచు బంధుత్వం కూడా వుంది. సౌభాగ్య మాటా మంచితనం చూడగానే నచ్చాయి వాళ్లకి.

నాతో పాటు నా సుపుత్రుడు కూడా వుంటాడు అంది సౌభాగ్య.

ఆనంద్‌ని ఎగాదిగా చూశారు వాళ్లు. చురుగ్గా, చాకులా ఉన్నాడు కుర్రాడు. ఏం చేస్తున్నావ్ అంటే ఇలా ప్రయత్నాలు చేస్తున్నాను అని చెప్పాడు.

"పొద్దున్నే వెళ్లి ఏ రాత్రికో వస్తాడు. ఇంటి పట్టున వుండడు," అంది సౌభాగ్య.

ఇంటివారికి ఏమీ అభ్యంతరం అనిపించలేదు. కుర్రవాడు ఏదైనా అవసరం పడితే ఆదుకుంటాడు అనుకున్నారు.

ఇంట్లోనే ఓ గది ఇచ్చారు వాళ్లకి. సౌభాగ్య దినం అస్తమానం శ్రీదేవమ్మని కనిపెట్టుకుని వుండేది. ఆనంద్ తన ప్రయత్నాలలో ఉన్నాడు.

అతనికి రచనలంటే మక్కువ. ఏదైనా సీరియల్‌కి స్క్రిప్టు రాయాలని ఆశ. అలా అని దాని కోసమే పట్టుబట్టి కూర్చోకుండా ఏ పని దొరికినా చేస్తాడు. ప్రస్తుతం ఒక రచయిత దగ్గర పని దొరికింది. అతని వెంటే వుండడం, చెప్పిన పని చెయ్యడం, రోజుకి ఓ యాభై చేతిలో పెడుతున్నాడతను. బస్ పాస్ ఇచ్చాడు. భోజనం కూడా పెడుతున్నాడు.

ఆ రచయిత ఒక ఛానెల్ వారికి కథ వినిపించే పనిలో వున్నాడు. ఛానెల్ వారికి కథ వినిపించి ఓకే

అనిపించుకోవడం ఆషామాషీ వ్యవహారం కాదు. ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తారు. వాళ్లకేం కావాలో వాళ్లకే తెలియదు. కాలికేస్తే వేలికేసి, వేలికేస్తే కాలికేసి కాల్చుకు తింటారు.

ఆవకాయ అందరూ ఇష్టపడతారు కాబట్టి అదే కావాలి. కానీ మూసపద్ధతిలో ఆవపిండీ, కారం, ఉప్పు కాకుండా వేరే పదార్థాలు వాడాలి. అలా అన్నారు కదా అని ఏ నువ్వు పిండో, నార్త్ ఇండియన్ మసాలానో వేసి పెడతాం అంటే కొత్తదనాన్ని ప్రజలు ఇష్టపడతారో లేదో అని సందేహం. అలా వుంటుంది వారి వ్యవహారం.

అటు పాతా వద్దు, ఇటు కొత్తా వద్దు. ఛమక్‌మని మెరిసే కథ కావాలి. అది దొరకడం మహాకష్టం.

కాని ఒకసారి వారికి కథ నచ్చి అవకాశం వస్తే రచయితకి జాక్‌పాట్ తగిలినట్టే. అందుకే కాళ్లగిరిగేలా వాళ్ల చుట్టూ తిరుగుతూ, దవడలు పడిపోయేలా కథలు చెప్తూ వుంటారు రచయితలు.


ఆనంద్ బాస్ ప్రస్తుతం అదే పనిలో తిరుగుతున్నాడు. ఆయనతో తిరిగి ఆయన పడే పాట్లన్నీ దగ్గరుండి చూసి, పరిస్థితిని ఆకళింపు చేసుకుంటున్నాడు ఆనంద్.

జీవితం భలే చిత్రమైనది. ఎప్పుడు అదృష్టం తలుపు తడుతుందో ఎవరికీ తెలియదు. 'సిరిదా వచ్చిన వచ్చున సలలితముగా నారికేళ సలిలము భంగిన్' అని సుమతీ శతకకారుడు చెప్పకనే చెప్పాడుగా.

ఆనంద్ విషయంలోనూ అదే జరిగింది. ఊహించని దారిలోంచి వచ్చింది అదృష్టం. అలా ఇలా కాదు. దాంతో అతని దశ తిరిగిపోయింది.

అది ఎట్లా జరిగిందంటే, మామూలుగా సౌభాగ్య శ్రీదేవమ్మకు తోడుగా పడుకుంటుంది. పేరుకే పడుకోడం గానీ ఆ ముసలావిడ నిద్రపోదు. చీటికీమాటికీ లేపుతూనే వుంటుంది. ఏవో కబుర్లు చెప్తుంది. ఆవేళ పాపం సౌభాగ్యకి ఒళ్లు నెప్పులూ, తలనొప్పి. ఇంట్లో వాళ్లంతా పొరుగూరు పెళ్లికి వెళ్లారు.

మామూలుగా రాత్రి ఎనిమిదింటికి వచ్చాడు



ఆనంద్. ఇంట్లో పరిస్థితి గమనించాడు. "నువ్వు మాత్ర వేసుకుని పడుకో అమ్మా. బామ్మగారి దగ్గర నేను వుంటానులే," అన్నాడు. ఆవిడ ప్రాణం లేచొచ్చింది. మాత్ర వేసుకుని పాలు తాగి నిశ్చింతగా నిద్ర పోయింది.

శ్రీదేవమ్మ మంచం పక్కనే చాప పరుచుకుని పడుకున్నాడు ఆనంద్.

ఇలా కునుకుపట్టిందో లేదో పిలించింది శ్రీదేవమ్మ.

"కాసిని నీళ్లివ్వరా అబ్బాయ్," అంది.

మంచి నీళ్లు ఇచ్చి, "ఇంకా పడుకోలేదా బామ్మా!" అని అడిగాడు.

"ఎలా పడుకుంటానురా? అవతల నామీద బోలెడంత కుట్ర పన్నుతుంటేనూ?" అందావిడ.

అర్థం కాలేదు ఆనంద్‌కి.

"కుట్రా?" అంటూ ఆవిడనే అడిగాడు.

"అవున్రా! అటు చూడు," అని గోడవైపు చూపించింది. చూశాడు. నైట్ లైట్, దాని పక్కన ఓ బల్లి వుంది.

"ఏముంది బామ్మా? బల్లి! అదేం చెయ్యదు," అన్నాడు.

చిన్నగా నవ్విందావిడ.

"నీ తలకాయ! బల్లి కాదు! భక్తవత్సలం," అంది.

ఆనంద్‌కి అర్థం కాలేదు. "భక్తవత్సలమా వాడెవడు?" అయోమయంగా అడిగాడు.

"అదో పెద్ద కథ. భక్తవత్సలం మా నాన్నకి వేలు విడిచిన మేనత్త కొడుకు. మీకు భాగస్వామిగా వుంటా అని చేరి మా నాన్నని మోసం చేసి ముంచేశాడు. మా నాన్న వాడి మీద కేసు పెడితే పోలీసులు అరెస్టు చేసి జైల్లో పారేశారు. కోర్టులో పదేళ్ల కఠిన శిక్ష పడింది.

"ఇంకెవరైనా అయితే 'నా పాపానికి తగిన శాస్తి జరిగింది' అని ఊరుకునేవాళ్లే. వాడు అలా కాదుకదా! అవమానం భరించలేక జైల్లోనే చెట్టుకు ఉరేసుకుని చచ్చిపోయాడు.

చచ్చినవాడు నేరుగా నరకానికి పోయి ఏడవచ్చు కదా! వీడు దుర్మార్గుడాయేను! అందుకే ఇలా బల్లిగా మారి మా మీద కక్ష తీర్చుకోవాలని గత నలభై ఏళ్లుగా మా వెంట తిరుగుతున్నాడు," అందావిడ.

ఆనంద్‌కి నవ్వాగలేదు. "ఆ బల్లి భక్తవత్సలం అని నీకెలా తెలుసు బామ్మా?" అన్నాడు.

"ఆ మాట వాడే చెప్పాడు. 'నేను భక్తవత్సలాన్ని. మీ కుటుంబాన్ని సర్వనాశనం చేస్తా' అన్నాడు. నా దగ్గరే కాదురోయ్, అమెరికాలో వున్న నా పెద్ద తమ్ముడి దగ్గరికీ, ఆస్ట్రేలియాలో వున్న నా చెల్లెలి దగ్గరికీ, బొంబాయిలో వున్న నా చిన్న తమ్ముడి దగ్గరికి కూడా వెళ్లి, ఇలాగే మనిషి భాషలో చెప్పాడు."

"ఈ భక్తవత్సలం అన్ని దేశాలు, అన్ని ఊళ్లూ తిరుగుతూంటాడా బామ్మా?" అని అడిగాడు ఆనంద్.

"ఎందుకు తిరగడూ?! బల్లి వెధవ, వాడికి వీసా కావాలా, పాస్‌పోర్టు కావాలా, టికెట్టు కూడా కొనక్కర్లేదుగా. ఎక్కడికైనా వెళ్తాడు," అందావిడ.

ఈసారి నవ్వలేదు ఆనంద్. "మరి ఈ బల్లి ఇన్నేళ్లుగా మీ చుట్టూ తిరుగుతున్నా పగ తీర్చుకోలేదా?" అడిగాడు.

"ఏడిశాడు వెధవ. మాకు మరకట మహాన్ స్వామి వారి అండదండలున్నాయి."

"మరకట మహాన్ స్వామా? వాడెవడూ?"

"చెంపలేసుకోరా వెధవా. ఆయన మహానుభావుడు. వాడూ గీడూ అంటే కళ్లు పోతాయ్," అందావిడ భక్తిగా లెంపలేసుకుని.

"సర్లే. పొరపాటయింది. వారెవరూ?"

"మహా మాంత్రికుడు. భూతప్రేత పిశాచాలన్నీ ఆయన ఆధీనంలోనే వుంటాయి. ఢాకిని వాళ్లింట్లో గిన్నెలు తోమి ఇల్లు తుడిచిపోతుంది. కాపాలిక వంట చేసిపోతుంది. బేతాళుడు పొద్దున్నే వచ్చి పాలూ, పేపరు ఇచ్చిపోతాడు."

"ఓహో, అలాగా!" ఒళ్లంతా చెవులు చేసుకుని వినసాగాడు ఆనంద్.

"ఆయన మా కుటుంబానికీ ఫేమిలీ మాంత్రికుడు. ఆయన ఈ కుట్ర కనిపెట్టి దానికి విరుగుడు చేశాడు."

"అంటే తాయెత్తులు కట్టాడా బామ్మా?"

"ఆయన తాయెత్తులెందుకు కడతాడ్రా! అదుగో ఆ కిటికీలో ఏముందో చూడు," అంది.

అటు చూశాడు. కిటికీలో ఓ పిల్లి పడుకుని వుంది.


"పిల్లి వుంది బామ్మా."

"పిల్లి కాదురా పిచ్చిసన్నాసీ. వాడు పినాకపాణి," అందావిడ గర్వంగా.

"పినాకపాణా? అతడెవరు?"

"పినాకపాణి, మా తాతగారి దగ్గర పెద్ద గుమాస్తా. మా కుటుంబం అంటే తగని విశ్వాసం. ఎప్పుడైతే భక్తవత్సలం బల్లిరూపం దాల్చి మామీద ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడో మరకట మహాన్ స్వామివారు- ఆ సమయంలో మరణించిన పినాక పాణి ఆత్మను ఈ పిల్లి శరీరంలో ప్రవేశపెట్టారు. భక్తవత్సలం బల్లి రూపంలో ఎక్కడికి వెళ్తే పినాకపాణి పిల్లి రూపంలో అక్కడికి వచ్చి అతడి ఎత్తులన్నీ చిత్తు చేస్తూ వుంటాడు," అని చెప్పి ఆవలించి, "ఇహ పడుకుంటానేం!" అని నడుం వాల్చింది శ్రీదేవమ్మ.

ఆనంద్ మనసులో చెప్పలేనంత ఉద్వేగం. యురేకా! మనసులో మంచి ఆలోచన రూపుదిద్దు కుంటోంది.




కలిసొచ్చే కాలం వస్తే నడిచొచ్చే కొడుకు పుడతాడు అని సామెత చెప్పినట్లూ మర్నాడో విచిత్రం జరిగింది.

ఆవేళ మధ్యాహ్నం ఆనంద్‌ని వెంటబెట్టుకుని ఛానెల్ ఆఫీసుకు వెళ్లాడు ఆనంద్ బాస్. షరా మామూలే. ఆవేశపడిపోతూ అమిత ఉద్వేగంతో కథ వినిపించాడు. అంతా విని ప్చ్ అని పెదవి విరిచారు ఛానెల్ వాళ్లు.

ఆ రచయితకీ ఓర్పు నశించిపోయింది. విసురుగా బయటకొచ్చేశాడు. "గతంలో రెండు సీరియల్స్‌కి రాశాను. ఇంత యాతన ఎప్పుడూ పడలేదు. ఎన్ని కథలు చెప్పినా ఆవలిస్తుంటే నేనెక్కడ చచ్చేది? ఇక నావల్ల కాదు. వేరే చోట ట్రై చేస్తాను," అనేసి ఆ కాయితాలు విసిరికొట్టాడు. అవి భద్రంగా ఏరుకుని ఆయన్ని అనుసరించాడు ఆనంద్.

ఆనంద్ వంక చిరాగ్గా చూశాడాయన. "ఏమిటో నీ అసిస్టెన్స్ నాకు అచ్చి రాలేదు. నువ్వింకెక్కడైనా పని చూసుకో," అని రెండొందలు చేతిలో పెట్టి వెళ్లిపోయాడు.

ఉద్యోగం వూడిపోయిందని ఏం బాధపడలేదు ఆనంద్. పదిసార్లు ఆ ఛానెల్‌కి వెళ్లాడు కాబట్టి ఆ పరిచయం ఆధారంగా కాళ్లా వేళ్లాపడి, "నా దగ్గరో స్టోరీ లైను వుంది," అని మొత్తుకున్నాడు.

ఆ ఛానెల్ వాళ్లూ దీనస్థితిలోనే వున్నారు. అవతల ఓ సీరియల్ ఆఖరిదశకి వచ్చేసింది. అప్పటికే సాగదీసి, సాగదీసి చచ్చి సతమతమైన వాళ్లు ఇక మా వల్ల కాదు అని చేతులెత్తేశారు.

ఆ స్పాట్‌లో అర్జెంటుగా వేరే సీరియల్ వేసు కోవాలి. అందుకు సరే కథ వింటాం అన్నారు. వాళ్లక్కా వలసింది కథ. అది ఎవరు చెప్తేనేం? కొత్తవాడైతే మరీ మంచిది. ఫ్రెష్‌గా ఆలోచిస్తాడు. పారితోషికం కూడా తక్కువే ఇవ్వొచ్చు. ఫలానా టైముకి రమ్మన్నారు.

పకడ్బందీగా సినాప్సిస్ తయారుచేసు

కుని వెళ్లాడు ఆనంద్. మొదటి అయిదు నిమిషాల్లోనే ఛానెల్ వాళ్లు ఫ్లాట్ అయిపోయారు. మనిషి బల్లిగా, మరో మనిషి పిల్లిగా మారడం సరికొత్త పాయింట్. అది చాలు. పదమూడు ఎపిసోడ్‌లకు సింగిల్ లైన్ ఆర్డరు వేసుకురా అన్నారు. అదీ ఓకే అయింది. ఇచ్చిపుచ్చు కోడాలు మాట్లాడుకుని డైలాగ్ వెర్షన్ రాయమన్నారు. అదీ ఓకే అయింది. ఇహ చెప్పేదేముంది?

భక్తవత్సలం, పినాకపాణి, మరకట మహాన్ స్వామి ముచ్చటగా ఆ మూడూ ముఖ్యపాత్రలు.

మొదటిరోజు బామ్మగారికి సాయంగా పడుకున్నవాడు మర్నాటి నుంచి అదే దినచర్యగా మార్చుకున్నాడు. కొడుకు నిర్ణయంతో కొండెక్కినట్లూ అయింది సౌభాగ్యకి. నిశ్చింతగా గుర్రెట్టి నిద్రపోతోంది.

ఇక శ్రీదేవమ్మ, ఆనంద్ వాళ్లదే రాజ్యం.

ఈ బల్లి, పిల్లి కథ విన్న మర్నాడే ఆవిడని అడిగాడు - ‘‘భక్తవత్సలం రాలేదేం బామ్మా? పినాకపాణీ లేరు, ఏమయ్యాడు?’’ అంటే -

ఆశ్చర్యంగా చూసిందావిడ. ‘‘ఎవర్రావాళ్లు? నీ ఫ్రెండ్సా?’’ అంది.

ఇవాళ చెప్పింది మర్నాటికి మర్చిపోతుందీవిడ. అదీ ఒకందుకు మంచిదే, అనుకున్నాడు. ఆవిడని మాటల్లో పెడితే, ఇంకా కొన్ని కొత్త విషయాలు తెలిశాయి. ఆవిడకి మందారవల్లి అనే ఓ ఫ్రెండు వుండేదిట. ఆవిడని పెళ్లిచూపులు చూడ్డానికి వచ్చిన పెళ్లికొడుకు శ్రీదేవమ్మని పెళ్లి చేసుకున్నాడట. దాంతో ఆవిడ కక్షగట్టి చేతబడి చేయించిందట. శ్రీదేవి వాళ్లమ్మ కూడా శ్మశానానికి వెళ్లి క్షుద్రవిద్యలు నేర్చుకుని తిప్పికొట్టిందట. అలా రోజుకో ఇన్సిడెంట్.

ఆనంద్ ఆనందానికి పట్టపగ్గాలు లేవు. ఓ పాతిక ఎపిసోడ్లు హరికథలో పిట్టకథల్లా సైడ్ ట్రాక్‌లో ఓ కథ నడిపి అది ముగించేసి అవతల పారేసి ఇంకోటి అందుకోవచ్చు. మెయిన్ కథ ఓ పక్కన వుండనే వుంటుంది.

ఆనంద్ రాసిన సీరియల్ ఆరు ఎపిసోడ్ల షూటింగ్ పూర్తి చేసేసుకుంది. పేరు మామిడితోరణం. ఆనందే పెట్టాడు. గత కొన్నేళ్లుగా అన్ని సీరియల్సూ చూసి వున్నాడేమో సీరియల్‌ల లోటుపాట్లన్నీ తెలుసతనికి.

పేరుకీ కథకీ సంబధం వుండకూడదు.

‘ఆనందమయమైన సంసారం’ అని పేరున్న సీరియల్లో అనుక్షణం కొట్టుకుచావడమే.

‘ఆదిలక్ష్మి వంటి అత్తగారు’ సీరియల్‌లో అత్తగారు, తెల్లారే లేచి స్నానం పానం ముగించి ఏ కోడల్ని ఎలా చంపాలా అని పథకాలు వేస్తూ వుంటుంది. అది ఆవిడ దినచర్య.

‘ఏడడుగులు - ఏడుజన్మలూ’ సీరియల్‌లో ఏ జంట తిన్నగా కాపురం చేసి ఏడవదు.

కాబట్టి ఇదంతా అధ్యయనం చేసి తన సీరియల్‌కి మామిడితోరణం పేరు నిర్ణయించాడు.

మామిడితోరణం సీరియల్ హోరెత్తించే ప్రకటనల అనంతరం ప్రముఖ ఛానెల్‌లో ప్రారంభం అయింది.

జనాన్ని ఆకర్షించసాగింది. మామూలుగా సీరియల్ చూసేవాళ్లకి అర్థంకాదు. కానీ మామిడి తోరణం తీసేవాళ్లకి కూడా అర్థం కావడంలేదు. అయోమయం. అర్థాంతరన్యాసం.

ఎప్పుడే మలుపు తిరుగుతుందో తెలియదు. బతికున్న పాత్ర చచ్చిపోతుంది. చచ్చిపోయిన పాత్ర మంత్రశక్తితో మళ్లీ బతికి వచ్చేస్తోంది.

ఈ పాత్ర ఎన్నాళ్లుంటుంది అని రచయిత ఆనంద్‌ని అడిగితే, అతను గంభీరంగా నవ్వి వూరుకుంటాడు. అతనికి మాత్రం ఏం తెలుసు పాపం? ఆ సీరియల్‌కి ఘోస్టు రైటర్ వేరే వుందిగా మరి. ఆవిడేం చెప్తే దాన్ని బట్టి రాసుకుంటాడు ఈ రచయిత. ఆవిడ దయ, వీళ్ల అదృష్టం.

రోడ్డు పక్కన మిర్చీ బండివాడు ఏ పూట సరుకు ఆ పూట కొనుక్కొచ్చి బజ్జీలు వేసి, అమ్మేసి సాయంత్రం బండి కట్టేసి ఇంటికెళ్లిపోయినట్లూ వుంది ఆ సీరియల్ వ్యవహారం.


ఏం వున్నా ఏం లేకపోయినా, మామిడితోరణం యూనిట్ వారి అదృష్టం బావుండడం వల్ల ఆ సీరియల్ జనాదారణ పొందింది. మంచి టి.ఆర్.పి.

రేటింగ్ సంపాదించుకుంది. ముఖ్యంగా బల్లి భక్తవత్సం, పిల్లి పినాకపాణి పాత్రలు హిట్ అయ్యాయి.

ఛానెల్ వాళ్లు కూడా ఆనందించారు. ఈ మాత్రం నిలబడిందంటే కళ్లు మూసుకుని ఓ అయిదేళ్లపాటు లాగెయ్యచ్చు.

ఆనంద్‌కీ తృప్తిగా వుంది. తను అనుకున్నది సాధించినందుకు. సంతోషంతో పొంగిపోతున్నాడు. నిజానికి పాపం అతనూ చాలా కష్టపడుతున్నాడు. బామ్మ చెప్పినవన్నీ ఈ కాలానికి అనుగుణంగా రాయాలి కదా! ఆవిడ, 'మా ఇంట్లో వంటావిడ గన్నేరు పప్పేసి పచ్చడి నూరి కోడలికి పెట్టి చంపేసింది,' అని చెప్తే అది మార్చి అత్తగారి పాత్ర పనిమనిషిని పిల్చి యాభై రూపాయలిచ్చి పది రూపాయల కొత్తిమీరా, 5 రూపాయల కరివేపాకు, మిగిలిన డబ్బుకు విషమూ పట్రా, అని విషం తెప్పించి కాఫీలో కలిపి కోడలికి స్తుంది. ఆలా చాకచక్యంగా కథ నడిపిస్తున్నాడు.

అతని ప్రతిభ కనిపెట్టి మరో సీరియల్ రాయమని అవకాశం వచ్చింది. కాని అతనొప్పుకోలేదు. ఇదంతా బామ్మ ప్రతిభ. ఆమె ప్రభావం నుంచి బయటపడి తనంతట తను ఇంత పటిష్టంగా, రాయగలిగే స్థితికి చేరుకుని అప్పుడు, సొంతంగా ఓ సీరియల్ రాయచ్చు.




మామిడితోరణం సీరియల్ పుణ్యమా అని ఆనంద్‌కి మంచి పేరే వచ్చింది. అటు మాంత్రికులు, మహిమలు, పరకాయప్రవేశం, ఇటు పార్కుల్లో షికార్లు, మాల్స్‌లో షాపింగులు కలబోసి నడుస్తున్న సీరియల్ జనాన్ని ఆకట్టుకుంది. విడవకుండా చూస్తున్నారు.

శ్రీదేవమ్మగారిని ఆనంద్ ప్రత్యక్షదైవంలా చూసుకుంటున్నాడు. ఆవిడ కోసం మెత్తటి చీరెలు కొని పెట్టాడు. స్వీట్లు, పళ్లు పట్టుకొచ్చి ఇస్తాడు.

శ్రీదేవమ్మ పిల్లలకి చాలా సంతోషంగా వుంది.

మామిడితోరణం రచయిత ఆనంద్ మావాడే అని గర్వంగా చెప్పుకుంటున్నారు.

ఇక సౌభాగ్య ఆనందం అంతా ఇంతా కాదు. పుత్రోత్సాహంతో పొంగిపోతోంది.

అంత పేరు తెచ్చుకుని బాగా సంపాదించుకుంటున్నా తల్లిమీద ప్రేమతో తనకి సాయం చేస్తూనే ఉన్నాడు. పగలంతా ఆ పెద్దావిడని తాను చూసుకున్నా, రాత్రి డ్యూటీ కొడుకే తీసుకోవడంతో ఆవిడ పని సుళువు అయింది.

ఎంత ఆలస్యంగా వచ్చినా బామ్మ భారం తన మీదే వేసుకుంటాడు.

"పోన్లేరా నాయనా ఈ పూటకి నువ్వు హాయిగా నిద్రపో. అలసిపోయి వచ్చావు. బామ్మకి సాయం నేను పడుకుంటానులే," అన్నా వినిపించుకోడు.

ఎందుకు వినిపించుకుంటాడూ? శ్రీదేవమ్మ బాధ్యత ఇంకొకరికి అప్పగిస్తే అవతల మామిడి తోరణం కాస్తా వాడిపోతుంది.

బామ్మ బాధ్యత ఎవరికీ ఇవ్వడు సరికదా, రోజూ పొద్దున్న లేవగనే, 'భగవంతుడా! ఇంతకాలం బండి లాగిన బామ్మ, ఇదే స్థితిలో మరికొంత కాలం జీవించేలా చూడు,' అని దణ్ణం పెట్టుకుంటాడు. ❀

# Enjoy Araku Boomi Instant Coffee

- Arabica Beans from Araku Valley
- Award Winning Beans
- Quality Highly Ranked by Specialty Coffee Association
- No Chicory. 100% Pure Coffee
- Tastes like Filter Coffee

**Available at your local Indian stores.**

araku
boomi
instant
coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

# మంచుపల్లకీ







'ఎవరినన్నా పెళ్లి చేసుకోవాలి ఈ నెలలో... అనుకుంటా బజార్లో నడుస్తా వస్తున్న నాకు ఒంట్లో నలతగా ఉన్నట్టనిపించడంతో, హాస్పిటల్‌కెళ్తే తెలిసింది గర్భవతినని...' అంటా రాయడం మొదలెట్టానో లేదో ఒక్క కుదుపుతో ఆగి మళ్లీ కదిలింది మేమెక్కినా రైలు.

"నా పేరు కళ... పూర్తిపేరు జీవకళ..."

"నీ పేరేంటీ?"

"రూప."

"పూర్తిపేరు చెప్పు?"

"సాధురూప."

"మరి నీ పేరూ?"

"శూన్య."

"ఇదేం పేరూ?"

"మా ఇంట్లో పుట్టినోళ్లంతా చచ్చిపోతున్నారని ఈ పేరు పెట్టేరంట నాకు..." రాయడం కంటిన్యూ చేస్తుంటే మళ్లీ ఆగింది రైలు.


కిటికీ దగ్గర కూర్చుని సిగరెట్ కాలుస్తున్న వేమూరి సత్యంగారు జయంతి ముఖచిత్రంతో ఉన్న ఆ వారం ఆంధ్రప్రభ వీక్లీలో యండమూరి వీరేంద్రనాథ్ వేరే పేరుతో రాస్తున్న 'వేపమండలు' సీరియల్ చదువుతున్నారు.

ఆయన పక్కనే కూర్చున్న హరి అనుమోలు ఆ పత్రికలోకి తొంగిచూస్తా "డైలాగ్స్ రాయడానికొచ్చినపవిడు ఈ మేటర్ మన ఆఫీస్‌లో కూర్చునే రాసేరాయన," అన్నాడు.

సమాధానం చెప్పని సత్యంగారు ఆ సీరియల్ చదవడంలోనే లీనం అయిపోయున్నారు.

నా సీట్లోంచి లేచి వాళ్ల దగ్గరకొచ్చిన నేను,

"ఎక్కడిదాకా వచ్చేం?" అన్నాను.



నావేపు చూసిన హరి, "ఎంత లేదన్నా సికింద్రాబాద్ స్టేషన్ రావడానికో గంట పడద్దేమో!" అన్నాడు.

ఎంట్రీ గేటు దగ్గరకి నడుస్తుంటే ఇద్దరు ముగ్గురు పాసింజర్స్ చేతుల్లో ఆంధ్రప్రభ వీక్లీ. అంతా ఆ 'వేపమండలే' చదువుతున్నారు. ఇంకొంచెం ముందుకెళ్లాక కిటికీ దగ్గర సింగిల్ సీట్లో కూర్చున్న ఆ అశోకా టెర్లిన్ షర్ట్ మనిషి, ఆంధ్ర

పత్రిక వీక్లీ దీపావళి సంచిక తిరగేస్తుంటే చూసి కొంచెం షాకయ్యాను. 3.11.‘67 వెల 40 పైసలు అని ఉంది.

లీనమైపోయి అతను చూస్తున్న ఆ పత్రిక ముఖ చిత్రాన్నే చూస్తున్న నాకు ఏడిద నాగేశ్వర్రావుగారు ఐదొందలకి అద్దెకున్న ఆ అన్నపూర్ణమ్మ ఇల్లు గుర్తొచ్చింది.

ఆ అన్నపూర్ణమ్మ చీకటింట్లో ఎన్నెన్ని పాత పత్రికలో. అపవిడపవిడూ ఆ కట్టల దుమ్ము దులుపుతుండేవాడు పెళ్ళికాని ఆవిడ ముసలి తమ్ముడు.

గాలి విసిరికొడ్తున్న ఆ గుమ్మం దగ్గర కాసేపు నిలబడ్డాక వెనక్కొచ్చి సత్యంగారి పక్కన చతికిలబడ్డ నేను, “ఏ లాడ్జిలో దిగుతున్నాం?” అన్నాను.

తలపైకెత్తినా మనిషి, “ఈ రెండ్రోజులకి లాడ్జిం గెందుకూ? మా మండవ గోపాలకృష్ణ ఆఫీసు తెలుసు గదా నీకు...అందులో ఉందాం,” అన్నారు.

*

నిన్న మద్రాసులో మేమెక్కిన ఆ హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ స్టేషన్‌లో ఆగాక దిగి బయటికొచ్చేకా, ఆటోలో ఇలా కూర్చున్నామో లేదో పెద్ద జర్కిచ్చి బయల్దేరిందది.

పొద్దుటే చలి. ట్రాఫిక్ పెద్దగా లేదు. డబుల్ డెక్కర్ బస్సులూ, అంబాసిడర్, ఫియట్ కార్లూ, పాత ఫియట్ టాక్సీలూ, ఆటోలూ, ఎక్కువగా రిక్షాలూ రోడ్డువారగా వెళ్తున్న సైకిళ్లు. గోడలకి అంటించిన ఈమధ్య రిలీజైన మధురస్వప్నం, రాగదీపం సినిమాల పోస్టర్లు.


బేగంపేట, అమీర్‌పేట దాటిన మా ఆటో నిశ్శబ్దంగా ఉన్న సంజీవరెడ్డి నగర్లోకొచ్చింది. ఒకే మోడల్లో కట్టున్నాయి ఇళ్లన్నీ. SRT, 2RT, 3RT అన్న నంబర్లు గేట్లపక్కన గోడలమీద రాసున్నాయి.

“44/3RT ఎక్కడో చూడు,” అంటా ఆటో డ్రైవర్‌తో అన్న సత్యంగారు,తను కూడా తొంగిచూస్తా ఒకిల్లు కనిపించిన వెంటనే, “ఇదే ఆపాపు,” అన్నారు.

దిగిన మేం లోపలికెళ్లి, ఇందాక సత్యంగారు చెప్పిన మెట్ల దగ్గర గదిలో మా సామాన్లు పెట్టుకున్నాం.

ఒకళ్లు బాత్‌రూంలోకీ ఇంకొకళ్లు లెట్రిన్‌లోకీ దూరితే ఇందాక ట్రైన్‌లోనే ఆ పన్లన్నీ అవ్వగొట్టేసుకున్న నేనుమట్టుకి ఆ గోపాలకృష్ణగారి హోమ్ లైబ్రరీ చూడ్డంలో పడ్డాను.

తెన్నేటి సూరి ఛంఘిజ్‌ఖాన్, మద్దిపట్ల సూరి అనువాదం చేసిన *ఠాకూర్ కథలు*, బిబూతి భూషణ్ బంధోపాధ్యాయ వనవాసి, ఖరగ్‌పూర్‌లో ఉండే చలంగారి స్టూడెంటెటయిన వై. చందర్‌గారు ఎడిట్‌చేసిన చలం సాహిత్య సుమాలు, కోరంగి ఓడలరేవు మీద సాధు సుబ్రమణ్య శర్మ *బంకోలా* - అబ్బ! ఎన్ని మంచి పుస్తకాలు అనుకుంటూ వీటన్నింటి మధ్య మొన్నెప్పుడో రిలీజైన నా మహల్లో కోకిల నవలగానీ ఉందా అని వెతకబోతా, ఎవరో కుదిపేసినట్టు ఆగిపోయేను. ఇన్ని గొప్ప పుస్తకాల మధ్య నేను రాసిన ఆ చిత్తుకాగితాల కట్ట ఉండాలనుకోడం ఎంత తప్పు అనుకుంటా అదే హాలులో ఇంకో పక్కన సర్దిన ఆడియో కేసెట్ల బీరువా దగ్గర కెళ్లేను. ఘంటసాల, ఆనందశంకర్, మెహిదీ హాసన్, బడేగులామ్ ఆలీ వీటితో పాటు జగజిత్‌సింగ్ పాడిన తుమ్‌నహీ హమ్‌నహీ గజల్ కూడా ఉంది. చిత్ర మేమంటే నేనిప్పుడు తీయబోయే మంచు పల్లకీలో ఆఖరి పాట అదే. ఆ తమిళ్ మ్యూజిక్ డైరెక్టర్లు కాపీ కొడితే అది నచ్చిన నేను తెలుగులో కూడా వాడుకుందామని ‘మేఘమా దేహమా మెరవకే ఈ క్షణం’ అంటా లిరిక్ రాయించుకున్నాను వేటూరిగారితో.




*

మేమంతా రెడీ అయ్యేక ఆ సంజీవరెడ్డి నగర్ మొత్తం కలతిరుగుతున్నాం. ప్రశాంతంగా ఎంత బాగున్నాయి వీధులు! అయిదుగురు ఫ్రెండ్సూ కూర్చునే పిట్టగోడ కోసం వెతుకుతున్నాం. ఎందుకంటే

వాళ్ల సీన్లు చాలా ఉన్నాయి సినిమాలో. అలాగే సుహాసిని అద్దెకి దిగే ఇల్లు, నారాయణరావు ఇల్లూ కూడా ఈ సంజీవరెడ్డి నగర్‌లోనే దొరికేలాగున్నాయి.

పొద్దుట పదిగంటలు దాటేక అంబాసిడర్ కార్లోంచి దిగిన గోపాలకృష్ణగారితో ఇదే ముక్కంటే నవ్వేసినాయన, "ఇక్కడ షూట్ చేస్తే జనాల్తో ఏ ఇబ్బందీ ఉండదు," అన్నారు.

"మిడిల్ క్లాస్ ఇళ్లవరకూ ఓకే. మరి సాయిచంద్ రిచ్ హౌస్ వెతకాలి మనం," అన్నాడు హరి.

"బేగం పేట రైల్వేస్టేషన్ ఎదురుగుండా ఉన్న మా సిస్టర్ ఝూన్సీగారిల్లు మీకు నచ్చొచ్చు," అన్న గోపాలకృష్ణగారు, "రండి ఫలహారాలు చేసేపని పూర్తి చేద్దాం," అన్నారు.

"ఆ 'మేఘమా దేహమా' పాటకి లొకేషన్స్ వెతకాలి," అన్నాను.

"అది నాకు చాలా ఇష్టమైన గజల్. అవునూ ఎలాంటి లొకేషన్ కావాలి నీకు?" అన్నారు గోపాలకృష్ణ.

"రూయినైపోయిన ముస్లిమ్ ఖిల్లాల్లాంటిది కావాలంటున్నాడీ వంశీ," అన్నారు సత్యంగారు.

కళ్లు మూసుకునేవో గుర్తు చేసుకున్న గోపాలకృష్ణ గారు, "నా కారెక్కండి ఒక చోటికెళ్దాం," అన్నారు.

మేమెక్కాక కదిలిన ఆ కారు బాలానగర్, బోయిన్‌పల్లి దాటుకుంటాపోతుంటే, "మీతోపాటు రావాల్సిన ప్రొడ్యూసర్ ప్రసాదరావుగారెక్కడ?" అన్నారు గోపాలకృష్ణ.

"ఏనుండి రాజమండ్రిలో ఉండిపోయేరాయన," చెప్పారు సత్యంగారు.

"ఆయన మన విజయచందర్ ఫ్రెండ్ కదా?"

"అసలుకొస్తే తుమ్మల గోపాలరావు ఫ్రెండ్. అతని ద్వారా విజయ్ చందర్‌కీ ఆ తర్వాత నాకూ దగ్గర య్యేడు," అంటా సత్యంగారు చెబుతుంటే కారు కొంపల్లి చివర్లో రోడ్డుకి ఎడాపెడా ఉన్న దాబాలు దాటెళ్తుంది.

కాస్త ముందు కెళ్లి ఎడంపక్కకి తిరిగి సన్నటి కంకరబాట మీంచెళ్తుంటే ఆ దారికి ఎడాపెడా పచ్చటి ద్రాక్షతోటలు. గుత్తులు గుత్తులుగా వేలాడుతున్న తెల్ల ద్రాక్షపళ్లు, చిక్కటి ఆ తోటల నీడల మధ్య చుక్కలు చుక్కలుగా పడ్తున్న ఎండపొడలు.

చూస్తున్న సినిమాటోగ్రాఫర్ హరి, "భలే గున్నాయి లొకేషన్లు," అంటున్నాడు.

ఒకచోట ఆగిన కారులోంచి దిగిన గోపాలకృష్ణ గారి వెనకాలే నడుచుకుంటూ వెళ్తున్నాం.

కొంతదూరమెళ్లాక కొంత శాతం కూలిపోయిన పాతకాలం నాటి భవనం ఒకటి కనిపిస్తే దాని దగ్గర కెళ్లాం.

ఏనాడో తెల్లసున్నమేసున్న ఆ బిల్డింగ్ గోడల దగ్గరకెళ్లి ఏదో వెతుకుతున్న గోపాలకృష్ణగారి వెనకాల నిలబడ్డాను.

బాగా మాసిపోయి దిగువలో నాచుపట్టి ఉన్న ఆ గోడలమీద పిచ్చిగీతలు, రాతలూ చాలా ఉన్నాయి.

వెతుకుతున్న గోపాలకృష్ణగారికేదో కనిపించడంతో వెనకాలే నిలబడ్డ నాతో అది చూడంటా చూపించేరు.

ఆ మచ్చలూ గీతల మధ్య బొగ్గుముక్కతో 'రాధ... గోపి' అంటా వంకర టింకరగా రాసుంది.

చదివిన నేను, "ఏంటిదీ?" అన్నాను.

"ఏంటో చెప్పుకోలేవా?... ఒక నిమిషం టైమివ్వనా?" అన్నారు.

"చెప్పలేనేమోలెండి," అన్నాను.

"మూగమనసులు సినిమా అంతా మీ కోటిపల్లి, సఖినేటిపల్లి ప్రాంతాల్లో తీసేరుగానీ, పండు ముసలైపోయిన జమునని నాగేశ్వర్రావూ, సావిత్రి కలిసే సీను మట్టుకి ఇదిగో ఈ బిల్డింగ్‌లో తీసేరు. ఈ రాధా...గోపీ అక్షరాలు ఆనాడా షూటింగప్పుడు రాసినవే తెల్సా?" అంటా గోపాలకృష్ణగారు చెబుతుంటే ఎక్కడెక్కడికో వెళ్లిపోయింది నా మనసు. ఆ మూగమనసులు సినిమా చూసిన జ్ఞాపకాలెన్నెన్నో.

"మరైతే ఆ 'మేఘమా దేహమా' పాట ఇక్కడే తీస్తావా?" అన్నారు గోపాలకృష్ణ.

"చిరంజీవిగారి డేట్లు పన్నెండురోజులే ఉన్నాయి మరి," అన్నాను.




"ట్రై చేస్తాం. ఇక్కడ తీస్తే ఆనాడు మూగ మనసులు తీసిన బిల్డింగ్‌లో తీసిన పాట అన్న పబ్లిసిటీకి కూడా పనికొస్తుంది మాకు," అన్నారు సత్యంగారు.

వెనక్కి తిరిగిన మేం ఇంకో రెండురోజులపాటు మిగతా లొకేషన్సన్నీ చూద్దామనుకుంటుండగా నా దగ్గరకొచ్చిన సత్యంగారు, "చిన్న పొరపాటు చేశామయ్యా" అన్నారు.

"ఏంటీ?" అన్నాను.

"ఆర్ట్ డైరెక్టరెవర్నన్నా ఫిక్స్ చేసుకుని మనతో తీసుకొస్తే బాగుండేది," అన్నారు.

"ఔనుగదా! నేనూ అదే అనుకున్నాను," అన్నాడు హరి అనుమోలు.

సబబుగా మాట్లాడుతున్నారు వీళ్లు అనుకుంటా ఆలోచిస్తున్న నాకు ఈ హైదరాబాదులోనే ఉండే ఆర్టిస్ట్ చంద్రగారు గుర్తుకురావడంతో, "అతన్ని పెట్టుకుందాం," అన్నాను సత్యంగారితో.

"బాపుగారి తర్వాత మా గొప్పగా బొమ్మలేసే మనిషి. సినిమాలకి చేసేడా మరి?" అన్నారు గోపాలకృష్ణగారు.

"మాభూమి సినిమాకి చేసేనని చెప్పినట్టు గుర్తు" అన్నాను.

"హైదరాబాదంతా కొట్టిన పిండైన చంద్రని ఆర్ట్ డైరెక్టర్‌గా అనుకోడం నాకు బాగుంది వంశీ," అన్నారు గోపాలకృష్ణగారు.

మా కారు నారాయణగూడా, దీపక్ థియేటర్ ఎదురుగా ఉన్న సందులోకి తిరిగిన వెంటనే కుడి పక్కనున్న పాత బిల్డింగ్ చూపిస్తా, "రైటర్ గోపీచంద్ గారిల్లు. అద్దిల్లనుకో," అన్నారు సత్యంగారు.

దాన్నే చూస్తున్న నేను, 'అయితే అసమర్థుని జీవయాత్ర లాంటి గొప్ప నవల ఈ ఇంట్లో కూర్చుని రాశారా ఆయన?" అనుకున్నాను.

ముందుకెళ్లిన కారు ఎడంపక్క ఖాళీస్థలంలో ఉన్న ఆ పాత ఇంటి ముందాగింది.

ఏ మూడ్‌లో ఉన్నాడో టేబుల్ ముందు కూర్చుని బొమ్మలేసేస్తున్న చంద్ర మమ్మల్ని చూసిన వెంటనే చేతిలో నిబ్ పక్కన పడేసేడు.

స్నేహం అన్నా సిగరెట్ అన్నా ప్రాణమైన చంద్ర ఇంతా అంతా కానంత అల్లరి చేసేస్తుంటే వచ్చిన పని చెప్పేం.

ఎగిరి గంతులెయ్యలేదుగానీ అంతపనీ చేస్తా, "ఇదిగో వంశీ! చిన్ని వేషం కూడా వేస్తాను మరి," అన్నాడు.

వాళ్లబ్బాయి చిన్నిగాడు స్టీలు కంచంలో టీ గ్లాసులు పెట్టుకునొస్తే ఓ గ్లాసందుకున్నాకా, కథ చెప్పి ఎలాంటి లొకేషన్లు కావాలో మాట్లాడదామనుకుని, "సాయంత్రం రానా?" అన్నాను.

"ఎందుకూ? వీళ్లని పంపించేసి మనం కూర్చుందాం. అంతా అయ్యేక మీరు దిగిన ఆ సంజీవరెడ్డి నగర్‌లో నా బండిమీద దింపుతాను నిన్ను," అన్నాడు.

చాలాసేపు కూర్చుని వాళ్లెళ్లిపోయాక సుహాసిని ఇందులో హీరోయిన్ అంటా తియ్యబోయే ఆ తమిళ సినిమా కథ చెప్పి మిగతా వివరాలు మాట్లాడేక, "అసలు నీకు డైరెక్టర్ ఛాన్సెలా వచ్చిందిరా వంశీ?" అన్నాడు చంద్ర.

నవ్వేసిన నేను, "అదో కథ. విని బొమ్మేస్తానంటే చెబుతాను," అంటా నవ్వేను.

తను కూడా నవ్వి, "మరి చెప్పు" అనేటప్పటికి మొదలెట్టాను-

సీతాకోకచిలుక సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాక చాన్నాళ్లపాటు పనిలేకుండా పోయిన నేను, నా

కలవాటైన ఏడిద నాగేశ్వర్రావుగారింటికీ, జ్యోతి మంత్లీలో ఎడిటర్ వేమూరి సత్యంగారింటికీ వెళ్తొస్తున్నాను.

సరిగ్గా అదే టైములో రాజమండ్రిలో గోదావరి చిట్‌ఫండ్ కంపెనీ ఓనరైన ఎమ్.ఆర్. ప్రసాదరావుగారు సినిమా తీస్తానంటే దానికి ఎగ్జిక్యూటివ్‌గా కుదిరేరీ సత్యంగారు.

కమల్‌హాసన్‌కి అన్నయ్యా, సుహాసిని తండ్రీ అయిన చారుహాసన్‌గారి దగ్గర మేనేజర్‌గా పనిచేసిన వడివేలు అనే అతను, 'సినిమా తియ్యాలనుకుంటు న్నాను,' అంటే ఒక మంచి స్క్రిప్టు చేసి, 'నా పేరెయ్య కండి,' అంటా దాన్నతనికిచ్చారంట చారుహాసన్. అది చాలా నచ్చేసిన వడివేలు సుహాసిన్నే హీరోయిన్‌గా పెట్టి సినిమా తీసేరు. పెద్ద హిట్టయిన ఆ సినిమా పేరు పాలయవన్న సోలై.

ఆ సినిమాని తెలుగులో తియ్యడానికి రైట్స్ కొన్న ప్రసాదరావు ప్రొడక్షన్ ఆఫీసు ఓపెన్ చెయ్యడానికి ఏదైనా ఇల్లు అద్దెకి దొరుకుతుందేమోనని తిరుగుతున్నారు.

ట్రస్టు పురంలో 32 సెకండ్ మెయిన్ రోడ్ అన్న నంబరు గల ఇంటి మేడమీద ఏడిద నాగేశ్వర్రావు గారుండేవారు. ఆ ఇంట్లో ఉన్నప్పుడే తీసిన *శంకరాభరణం* సినిమా తర్వాత కామదార్ నగర్‌లో ఎస్పీ బాల సుబ్రమణ్యం గారింటవతల లక్షాడెబ్బై అయిదు వేలు పెట్టి మంచి ఇల్లు కొనుక్కుని షిఫ్టవడంతో ఈ మేడ మీద పోర్షను ఖాళీ అయ్యింది.

ఆ ఇంటి గురించి చెప్పేటప్పటికి, "ఓనర్‌తో కొంచెం మాట్లాడిపెట్టు," అన్నారు సత్యంగారు.

అరవ తెలుగువాడైన ఆ ఇంటి ఓనర్ పేరు పుష్పాల సుందరబాబుతో, 'ఇవ్వొచ్చు మావాళ్లేనండి,' అంటూ మాట్లాడి ఒప్పించేక అడ్వాన్సిచ్చి అందులోకి దిగిపోయేరీళ్లు.

"డైరెక్టర్ బాపూగారైతే బాగుంటది," అన్నాను.

"మేమూ అదే అనుకుంటున్నాం," అంటా వెళ్లి వారిని కలిసేరు. కానీ డిస్కషన్స్‌లో ఏదో తేడా రావడంతో బంగారంలాంటి బాపూగారు ఈ సినిమాకి డైరెక్టర్ కాకుండాపోయేరు.

తర్వాత జంధ్యాలగారి దగ్గర కెళ్లారు. 'మీరు కొత్తవాళ్లు. డబ్బు సంచీ పట్టుకుని నా వెనకాల తిరిగితే చాలు సినిమా తీసిపెడతాను,' అన్న టైపులో ఏదో ఆయన అనేటప్పటికి, సినిమా మేకింగ్‌లో మా ఇన్వాల్వ్‌మెంట్ కూడా ఉంటుంది అనుకున్న వీళ్లు ఆయన్నొద్దనుకున్నారు.

వేజెళ్ల సత్యన్నారాయణని కలిస్తే, 'నా రెమ్యునరేషన్ లక్షరూపాయలు,' అన్నారు. వీళ్లనుకున్న బడ్జెట్‌కి చాలా ఎక్కువ ఎమౌంట్ అది. దాంతో ఆయన్నీ వద్దనుకున్నారు.

ప్రసాదరావూ, వేమూరి సత్యంగారు ఆఫీసులో కూర్చుని, 'మరి డైరెక్టరెవరా?' అనేసి తెగ ఆపసోపాలు పడిపోతుంటే వాళ్ల మధ్యలోకి దూరిన నేను, "*నాలాగ ఎందరో*... *కుక్కకాటుకి చెప్పుదెబ్బ* అన్న రెండు సినిమాలు చూసేను. కొంచెం కె. బాలచందర్‌గారి టచ్‌తో చాలా బాగున్నాయి. వాటి డైరెక్టర్ ఈరంకి శర్మ. మీ సినిమాకాయన బాగుంటారనిపిస్తుంది," అన్నాను.

"భలే చెప్పావ్!" అంటా నన్ను మెచ్చేసుకుని మర్నాడు తెల్లారేక మైలాపూర్‌లో ఉన్న ఆ శర్మ గారింటికెళ్లారు.

ప్రపోజలు విన్న ఆ శర్మగారు, "నాకు సెంటిమెంట్స్ చాలా ఎక్కువ. ఇవ్వాళ మంగళవారం... రేపు మాట్లాడుకుందాంగానీ ఎక్కడా మీ ప్రొడక్షన్ ఆఫీసు," అంటే చెప్పేసి బయల్దేరారీళ్లు.

వీళ్లకి శ్రేయోభిలాషైన ఒక ప్రొడ్యూసర్‌గారికిది తెలిసింది.

అర్జంటుగా కారేసుకునొచ్చినాయన అసలు మీకీ ఐడియా ఇచ్చినోడెవడోగానీ,ఆ డైరెక్టర్తో వర్కవుట్ కాదు అన్న అన్న టైపులో మాటాడి వెళ్లేటప్పటికి చాలా డల్లైపోయేరీళ్లు.

మర్నాడా ఈరంకి శర్మగారింటికెళ్లలేదు.

రాహుకాలం తర్వాతొస్తానన్న నిర్మాతలు ఎంతకీ రాకపోయేటప్పటికి ఆటో వేసుకుని ఈ ఆఫీసు కొచ్చేసిన శర్మగారు గేటుకేసున్న పెద్ద ఇత్తడి గాడ్రేజ్ తాళం కప్ప చూశాక ఎదురుగుండా ఉన్న నిద్రగన్నేరు చెట్టు నీడలో చాలాసేపు వెయిట్‌చేసి తిరిగెళ్లిపోయేరు.

డైరెక్టర్ ఫైనలైజవ్వడంలేదని తెగ ఇదైపోతున్న

ప్రసాదరావుగారు, రాత్రుళ్లు ప్రాబ్లమ్‌ని నాతో పాలు పంచుకుంటా, "ఎవరన్నా డైరెక్టర్ పేరు చెప్పవయ్యా వంశీ" అన్నారు.

మొన్న అనుభవానికి చాలా ఇన్సల్టయిపోయిన నేను చెప్పనుగాక చెప్పనన్నాను.

పదమూడో తారీఖు ఆవేళ. ఆ పొద్దుట నూట ఇరవై రూపాయలకి మేం అద్దెకుంటున్న ఆ కటకటాల ఇంటి పోర్షన్ దగ్గరకి ఆటోలో వచ్చిన వేమూరి సత్యం గారు, "డైరెక్టర్ ఫైనలైజై పోయాడయ్యా వంశీ," అన్నారు.

"అనుకున్నాను... ఈ చిరాకులో ఎవడో ఒకడ్ని చేసి పారేసుంటారని... ఎవరూ?" అన్నాను.

నవ్వేసిన సత్యంగారు, "నువ్వే," అన్నారు.

షాకై మా కటకటాలమీద పడ్డ నేను, "భలేవారే! నేను డైరెక్టరేంటండీ?" అన్నాను.

"ఈ న్యూస్ చెబితే ఎగిరి గంతెయ్యాల్సింది పోయి ఇదేంటయ్యా?" అన్నారు.

"ముప్పయ్యేళ్లు వచ్చేదాకా నేను డైరెక్టరవ్వను సత్యంగారూ," అన్నాను.

"ఇప్పుడు నీ వయసెంత?" అడిగారు సత్యం గారు.

'ఇరవైరెండో... ఇరవైమూడో...'

"ముప్పయ్యేళ్లదాకా ఎందుకూ?"

"నా దృష్టిలో సినిమా డైరెక్టరంటే మాటలు కాదు... చాలా నేర్చుకోవాలి... చాలా విషయాల మీద చాలా అవగాహన కావాలి... ముఖ్యంగా వరల్డ్ ఫిల్మ్ మీద."

"ఏం తెల్సుకుంటావ్ ఆ వరల్డ్ ఫిల్మ్ చూసి?"

"ఏంటంటారేంటీ! డేవిడ్‌లీన్ ఫిల్మోగ్రఫీ మొత్తం చూళ్లేదింకా. విట్టోరియా డెసీకా సినిమాలు కూడా. ఇంకా పాల్‌కాక్స్, టార్కవస్కీ, మిల్కా కశాసిమాకీ, మైకలాస్ జాన్స్కో వీళ్లందరి సినిమాలూ వోన్ చేసుకో కుండా డైరెక్టర్నంటా దిగడమేంటండీ?"

నేను మాట్లాడిందంతా విన్న సత్యంగారు, "డైరెక్టర్ల లిస్టు పెద్దదే చెప్పేవుగానీ ఆఫీసుకెళ్దాం రా," అంటే వెళ్లేను.

"నువ్వు అర్థం చేసుకున్నదీ, నేర్చుకున్నదీ చాలు గానీ..." అంటా మొదలెట్టి ఎడాపెడా వాయించేసిన ఆ వేమూరి సత్యంగారు, "ఈ సినిమాకి నువ్వు డైరెక్టర్‌వి అంతే," అనేసేరు.

"నాకు నీమీద నమ్మకం లేవయ్యా," అన్నారు ప్రసాదరావుగారు.

గజిబిజిగా ఉన్న నేను ఇంటికెళ్లి కాసేపు పడుకుని లేచేను. ఏమీ తొయ్యడంలేదు. లైబ్రరీ లోంచి చేతికందిన పుస్తకం తీసి చూస్తే 'అసమర్థుని జీవయాత్ర'. 'ఎందుకు' అన్న ప్రశ్న నేర్పిన వాళ్ల నాన్న గారికి అంకితం ఇచ్చారు రచయిత. ఇంకో పుస్తకం తీసి చూస్తే 'నేను' అన్న అంశంమీద మాట్లాడే నాకిష్టమైన మా రమణమహర్షి జీవితచరిత్ర. దాన్నీ పక్కన పెట్టేసి అటూ ఇటూ తిరుగుతుంటే ఏడుస్తున్న మా పిల్లని ఎత్తుకోమంది మా ఆవిడ. అసలే గజిబిజిగా ఉండే నా మనసు మరింత గజిబిజిగా తయారైంది.

ఆఫీసు మెట్లెక్కుతుంటే చూస్తున్న ఆంధ్రజ్యోతి పేపరు నాకిచ్చేరు ప్రసాదరావుగారు. న్యూసొచ్చేసింది. నా ఫొటో కూడా వేసేరు.

అప్పుడే లోపల్నుంచొచ్చిన సత్యంగారు, "మనం చేస్తున్న ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టు గాబట్టి ఆ చంద్రశేఖరన్ వేసిన హీరో వేషం కోసం మనకి కావల్సిన ప్రొడ్యూసర్ క్రాంతికుమార్‌గారు చిరంజీవి గారికీ సినిమా గురించి చెపితే చేస్తానన్నారుగానీ, ఫిబ్రవరిలో 13 రోజులే ఖాళీగా ఉన్నాయంట. ఇందాకే చెప్పారు అరవింద్‌గారు," అన్నారు సత్యంగారు.

"మరి డైలాగ్ రైటరెవరనుకుంటున్నావయ్యా? నువ్వే రాస్తావా?" అన్నారు ప్రసాదరావు.

"నేను రాయనండి. యండమూరి వీరేంద్రనాథ్ అయితే బాగుంటుందనుకుంటున్నాను," అన్నాను.

"అవును. ఆయనకి కమర్షియల్ సినిమాకి రాయడం ఇదే ఫస్ట్ టైమ్ కాబట్టి బావుంటుంది," అన్న సత్యంగారు వెంటనే ఆయనకి ఫోన్ చేసేసి అయిదో రోజు పొద్దుట ఫ్లైట్‌లో ఇక్కడికొచ్చేలా ఏర్పాట్లు చేసేసేరు.

వచ్చేరు వీరేంద్రనాథ్.

హోటల్ రూమ్ అక్కర్లేదు. మీ ఆఫీస్‌లోనే ఉంటానన్న వీరేంద్రనాథ్ ప్రవర్తనని మెచ్చుకుంటూ చాలా పొగుడుతున్నారు ప్రసాదరావుగారు.

ఆ సాయంత్రం అలా వాకింగ్‌కెళ్దాం రమ్మంటే వెళ్లానా వీరేంద్రనాథ్ కూడా.

మా ఆఫీసు వీధిలోనే ఉన్న కొడవటిగంటి కుటుంబరావు గారిల్లు దాటుతున్నప్పుడు, “ఈ సినిమాకి టైటిల్ ఏమన్నా అనుకున్నారా గురూ?” అన్నారు వీరేంద్రనాథ్.

“లేదండీ. హీరోయిన్ పేరు గీత కాబట్టి ‘మా మంచి గీతకీ మల్లెపూదండ’ అన్న టైటిల్ బాగుం టుంది అంటున్నారు సత్యంగారు,” అన్నాను.

అక్కడ్నించి ముందున్న ప్లేగ్రౌండ్‌దాకా వెళ్లేక “నాకో టైటిలనిపిస్తుంది గురూ,” అన్నారు వీరేంద్ర నాథ్.

“ఏంటీ?”

‘నీ మొదటి నవల పేరు మంచుపల్లకీ గదా?”

“ఔను.”

“అదే టైటిల్ నీ మొదటి సినిమాకి పెడితే బాగుంటుంది.,” అన్నారు.

ఈ ఐడియా అందరికీ నచ్చడంతో అదే పెట్టాం. నేను తియ్యబోయే సినిమా పేరు మంచుపల్లకీ.

ఆ తర్వాత చారుహాసన్‌గారితో మాట్లాడి ఒరిజినల్ వెర్షన్‌లో చేసిన సుహాసినినే దీంట్లో కూడా పెట్టేం. పెళ్లిబట్టల్లో ఆఫీసుకొచ్చిన రాజేంద్రప్రసాద్‌కో మెయిన్ వేషం .

“నీకు హెల్ప్‌గా ఉంటూ ధైర్యం చెప్పడానికి ఒక సీనియర్ అసోసియేట్‌ని పెట్టానయ్యా,” అంటా వచ్చిన సత్యంగారితో, “నాకో సాయం చెయ్యాలండీ,” అన్నాను.

“ఏంటీ?” అన్నారు.

“ఒకరోజు షూటింగ్‌కి కావల్సిన ఏర్పాట్లు చెయ్యండి... అది నాకు రిహార్సలు,” అన్నాను.

ఎటో చూసి కాసేపు కళ్లు మూసుకున్న సత్యం గారు ఏం మాట్లాడకుండా వెళ్లిపోయేరు.

ఆఫీస్‌లోనే షూట్.

సత్యంగారికి ఫ్రెండూ, ఆర్టిస్టూ అయిన ఇండి యన్ ఆయిల్ ప్రసాద్‌గారూ, ఒక లేడీ జూనియర్ ఆర్టిస్టూ యాక్ట్ చేస్తున్నారు.

అందరికంటే ఎక్కువ సందడి సత్యంగారు పెట్టిన ఆ సీనియర్ అసోసియేట్ డైరెక్టర్‌ది. నన్నో పక్కన నిలబెట్టి చాలా హడావుడి చేసేస్తున్నతన్ని చూస్తుంటే రాత్రి అనుకునొచ్చినవన్నీ మర్చిపోతు న్నాను.

సాయంత్రందాకా షూట్ చేశాక ఎక్స్‌పోజ్డ్ నెగెటివ్‌ని ప్రసాద్ లాబ్‌లో డెవలప్ చేసి పాజిటివ్ కోసం ప్రింటింగ్‌కిచ్చేడు హరి అనుమోలు.

వచ్చిన రషెస్‌ని కోడంబాక్కంలో లిబర్టీ థియేటర్ ఎదురుగా ఉన్న అప్సర లాడ్జి పైనున్న ఆ చిన్ని ప్రివ్యూ థియేటర్లో చూసేం. మర్నాడు ఆఫీసు కెళ్లాక ఎదురొచ్చిన ప్రొడ్యూసరు “ఏమయ్యా! ఇప్పుడు కాన్ఫిడెన్సొచ్చిందా నీకు? ...మాకెప్పుడో ఉందిలే” అన్నారు.

బాల్కనీ రెయిలింగ్ దగ్గర నిలబడ్డ నేను సత్యం గార్ని పిలిచి“అంత సీనియర్ అసోసియేట్ డైరెక్టర్ నాకు అవసరం లేదండీ,” అని మొన్న సీతాకోక చిలుకకి నాతోపాటు అసిస్టెంటుగా చేసిన ముడు చూరి దొరసామిరెడ్డిని పెట్టుకున్నాక, ఆ రషెస్ మళ్లీ చూస్తాను, అదే అప్సరా లాడ్జిలో ఇంకోసారి వేయించ మన్నాను.

ఒంటరిగా ఆ రష్‌పుటేజ్ మళ్లీ మళ్లీ చూసేక డైరెక్షన్ అనే వృత్తికి సంబంధించిన ఒక నిజం నాకు తెల్సింది. అదేంటంటే- ‘180’ డిగ్రీ రూలు నాకు పూర్తిగా తెలీదని.

(ఇంకా ఉంది)



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613



# కొసరి పాటలు కొసరాజు

***కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీతప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.***

***కొసరాజు రాఘవయ్యగారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు' సినిమాతో గానీ జరగలేదు.'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారితీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.***

***మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.***

## కృష్ణ, విశ్వనాథ్, బాలయ్య సినిమాలు

అలనాడు స్వర్ణయుగంలో రామారావు, నాగేశ్వరరావుల అగ్రేసరత్వం చూసినవారు తరవాతి తరం కథానాయకులను పెద్దగా లెక్కలోకి తీసుకోరుగానీ హరనాథ్, శోభన్ బాబు, కృష్ణ, కృష్ణంరాజు అందరూ అందగాళ్లు, చక్కని వాచికంగల మంచి నటులు, ప్రేక్షకుల అభిమానం పుష్కలంగా సంపాదించుకున్న వారే. ఆరోజుల్లోనే కాక చాలా రోజులపాటు తెలుగు హీరోలంత అందమైన వారు మిగతా భారతీయ చిత్రపరిశ్రమల్లో లేరన్న మాటలో అతిశయోక్తిలేదు.



దాదాపు సమవయస్కులైన హరనాథ్, శోభన్ ఒకే సమయంలో (1959 ప్రాంతాల్లో) సినీరంగంలోకి అడుగుపెట్టినా, హరనాథ్ విజయపథంలోకి (*గుండమ్మ కథ, సీతారామ కల్యాణం*, భీష్మ మొదలైన సినిమాల విజయాలతో) ముందు ప్రయాణించడమేకాక, సుకుమారుడైన రాముడుగా, నాజూకైన కృష్ణుడుగా ఎల్లరి పేరు, ప్రశంసలు అందుకున్నారు. కానీ వ్యక్తిగత బలహీనతల వల్ల, అయాచితంగా వచ్చిన పేరును నిలుపుకోలేక క్రమంగా తెరమరుగైపోయారు.

శోభన్‌బాబు అరవైలలో చాలా సినిమాల్లో నటించినా, మధ్యలో వీరాభిమన్యు వంటి విజయాలు చూసినా, ప్రవేశించిన పదేళ్లకుగానీ స్వతంత్రంగా హీరోగా నిలదొక్కుకోలేకపోయారు.

కృష్ణంరాజు 1966లో చిలకా గోరింక సినిమాతో హీరోగా తెర ప్రవేశం చేశారు. తరవాత అవకాశాలు రాక చాలా సంవత్సరాలు చిన్న పాత్రలతోనే సరిపెట్టుకుని స్వంత సినిమా నిర్మాణంతో 70ల్లో పెద్ద హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు.

వీరందరిలో చిన్నవాడైన కృష్ణ (ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి) విజయవంతమైన తేనెమనసులు (1965) సినిమాతో హీరోగా ప్రవేశించి *గూఢచారి116* (1966)తో మిగతా అందరికంటే ముందు తారా పథానికి దూసుకెళ్లిపోయారు. *గూఢచారి 116* తరవాత కృష్ణకు ఏకంగా ఇరవై సినిమాల ఒప్పం



దాలు జరిగాయట. గూఢచారి, జేమ్స్ బాండ్, క్రైం, యాక్షన్ తరహా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అంటే ఆరోజుల్లో కృష్ణే.

తెరంగేట్రం చేసి అయిదేళ్లు తిరగకుండా తన సోదరులు ఆదిశేషగిరిరావు, హనుమంతరావులతో పాటు పద్మాలయా సంస్థ స్థాపించి, నిర్మాణరంగంలోకి దిగటంలో కృష్ణ ఆత్మవిశ్వాసం కనబడితే, మొదటి సినిమా అగ్నిపరీక్ష (1970) పరాజయాన్ని లెక్క చెయ్యకుండా అప్పటికి తెలుగు చిత్రరంగంలో కనీవినీ ఎరగని స్థాయిలో, అంశంతో మోసగాళ్లకు మోసగాడు (1971) వంటి కౌబాయ్ సినిమా తీసి విజయాన్ని అందుకోవటంలో ఆయన సాహసమే కనబడుతుంది.

దీనిలో కృష్ణ తన అభిమాన నటుడు ఎన్టీఆర్ బాటలో నడిచినట్టు అనిపిస్తుంది. 1950లో కథానాయకుడిగా ప్రారంభించిన ఎన్టీఆర్ మూడేళ్లకే స్వంత సినిమాలు ప్రారంభించటం, మొదటి సినిమాలు ఆడకపోతే జానపద చిత్రరాజం జయసింహ (1955) తో పెద్ద విజయాన్ని అందుకోవడం గుర్తు చేసుకోవచ్చు.

రామారావు తన ఆదర్శాలకోసం, తనకు ఇష్టమైన పాత్రలు ధరించడం కోసం స్వంత సినిమాలు తీసి సంచలనాలు సృష్టిస్తే, ఆ స్థాయి నటుడు కాని కృష్ణ నిర్మాణంలో క్రొత్త పుంతలు తొక్కుతూ, ప్రపంచ స్థాయి సాంకేతికను తెలుగు సినిమాప్రపంచంలోకి తీసుకొచ్చి తనదైన చరిత్ర సృష్టించారు. ఎనభైలలో హిందీలో అధిక సంఖ్యలో సినిమాలు తీసిన దక్షిణ భారత నిర్మాణ సంస్థగా కూడా పద్మాలయా పేరు తెచ్చుకుంది.


విపరీతంగా కష్టపడి పనిచేస్తూ అతి తక్కువ సమయంలో అతి ఎక్కువ సినిమాలు చేయడంలో కూడా కృష్ణ రామారావును అనుసరించడమేకాక ఆయనతో పోటీ చెయ్యడం కనబడుతుంది. క్రితంసారి మనం చెప్పుకున్న అల్లూరి సీతారామరాజు (1974) కృష్ణ వందో సినిమా, అదీ కేవలం తొమ్మిదేళ్లలో.

పైన చెప్పినవేగాక, తెలుగులో మొదటి స్కోప్, మొదటి 70ఎంఎం చిత్రాల నిర్మాణం, అత్యధిక మల్టీస్టారర్ చిత్రాలు, అత్యంత విశ్వసనీయులైన అభిమానులు మొదలయిన ఎన్నో ప్రత్యేకతలు సంపాదించుకున్న కృష్ణ పరిశ్రమలో నిర్మాతల పాలిటి కల్పతరువుగా, ఒక మంచి మనిషిగా పేరు సంపాదించుకున్నారు.

అప్పటికి చిన్న గాయకుడిగా, హాస్యపాత్రలకు పాడుతున్న యస్పీ బాలసుబ్రహ్మణ్యంను తన పాటలు పాడమనటంలో కృష్ణ స్వతంత్రమైన అంచనా, ముందు చూపు తెలిస్తే, ఘంటసాల నిర్యాణం తరవాత అవకాశాలు లేక బాధపడుతున్న సమయంలో బాలుకు ధైర్యం చెప్పి తన సినిమాలతో జరుగుబాటుకు లోపం ఉండదన్న భరోసా కల్పించడలో ఆయన ఔదార్యం వ్యక్తమౌతుంది.

ఈ వ్యాసంలో ప్రధానంగా కృష్ణగారి సినిమాలలోని మరికొన్ని కొసరాజు పాటల గురించి చూద్దాం.

## 2




పద్మాలయావారి మొదటి చిత్రం అగ్నిపరీక్ష కోసం కొసరాజు వ్రాసిన 'కొండపై నిండుగా కొలువున్న మాతల్లి కనక దుర్గా నీకు జేజేలు' కొసరాజు వ్రాసిన భక్తి గీతాలలో నాకు అత్యంత ఇష్టమైనది. ముఖ్యంగా రెండో చరణం సాహిత్యం.

ఆదినారాయణరావు స్వరరచన, ఘంటసాల మేఘగర్జనం వంటి కంఠం ఈ

కొండపై నిండుగా కొలువున్న మా తల్లి
కనకదుర్గా నీకు జేజేలు... లోక
జనని శాంభవి నీకు దండాలు ॥కొండపై॥

భూలోకమందు మా పూజలందుకొనంగ
దుర్గవే... యిటకు దిగి వచ్చావు
కనక దుర్గవై యిక్కడే నిలచావు
కాళివైనా మహంకాళివైనా నీవె
బహురూపముల మమ్ముబ్రోచు అంబవు నీవే ॥కొండపై॥

శాంతమ్ముతో నీవు ప్రత్యమైతేను
చిరునవ్వు వెన్నెలలు కురిసేను
కరుణరసము వెల్లి విరిసేను
ఉగ్రమ్ముతో నీవు ఉరిమి చూచావంటే
గప్పు గప్పున నిప్పులురికేను
గుప్పు గుప్పున మంటలెగసేను
దుర్గా కనకదుర్గా కనకదుర్గా

పాటలో కొసరాజు సాహిత్యానికి వన్నె తెచ్చాయి. ఈ ముగ్గురి భాగ స్వామ్యంలో వచ్చిన పాట ఇది ఒక్కటే కనబడుతుంది.

ఆదినారాయణరావు తమ స్వంత సంస్థ అంజలీ పిక్చర్స్ సినిమాలకు తప్ప బయటవారికి పని చేసేవారు కాదు. అటువంటిది ఆయన పద్మాలయా సినిమాలకు పనిచేయడం ఒక విశేషం. మోసగాళ్లకు మోసగాడు సంగీతం ఆదినారాయణరావుగారిదే అంటే ఆశ్చర్యం కలుగవచ్చు.

గొప్ప సంగీతజ్ఞుడైన ఆదినారాయణరావుగారితో కొసరాజు పనిచేసినది ఇంతకుముందు చూసిన అంజలీ పిక్చర్స్ వారి ఋణానుబంధం, తరవాత పద్మాలయా వారి అగ్నిపరీక్ష, అల్లూరి సీతారామరాజు సినిమాలకే.

## 3

1972లో కృష్ణ సోదరులు తీసిన పండంటి కాపురం సినిమా పేరుబట్టి కథ ఊహించవచ్చు. ఈ సినిమాలో ఉమ్మడికుటుంబాన్ని ఆరడిపెట్టే జగడాల వదినను ఆటపట్టిస్తూ పాడే 'ఏవమ్మా జగడాల వదినమ్మా' కొసరాజు వ్రాసిందే. ఇది కాకుండా




ప్రాజెక్టు వచ్చి మన పిల్లకాలువలు
నురుగులు గ్రక్కుతూ పరుగులు తీయాలి
వన్నెచిన్నెల పైరుకన్నె సింగారించి
మను సిగ్గుతో తలవంచుకోవాలి

ఆడుతూ పాడుతూ ఆనందంగా వసంతమాడాలీ
జోరుగ వసంతమాడాలి

వెలవెల బోయె బ్రతుకుల్లోన వెన్నెలగాయాలీ
చల్లని వెన్నెల గాయాలీ

పాడిపంటలు పల్లెసీమలను పచ్చపచ్చగా చెయ్యాలీ
ధాటిమీరగా గిత్తలజోడు పోటురంకె లెయ్యాలి
ముసి ముసి నవ్వులు ముఖాలలోన గుస గుసలాడాలీ
కష్టజీవి తన కలలు ఫలించి
మీసంపై చెయి వెయ్యాలి ॥ఆడుతూ॥


నీ ఒయ్యారం ధాన్యలక్ష్మికి ఒంపులు సొంపులు దిద్దాలీ
సిగలో చెక్కిన పూలచెండు భూదేవికి హారం కావాలి
ఓరచూపులతో తియ్యని తలపులు
ఉక్కిరిబిక్కిరి చెయ్యాలీ
ఏటేటా ఈ వసంతాలలో తడిసి ముద్దై తీరాలీ
మనం తడిసి ముద్దై తీరాలీ ॥ఆడుతూ॥



1976లో వచ్చిన పద్మాలయా వారి పాడిపంటలు సినిమాకు వ్రాసిన 'ఆడుతూ పాడుతూ ఆనందంగా వసంతమాడాలి' అన్న వసంతోత్సవం పాట సాహిత్యం చూద్దాం.

అల్లూరి సీతారామరాజు చూసిన తరవాత చక్రపాణి అంత శక్తివంతమైన పాత్ర చూసిన జనం మామూలు పాత్రల్లో నిన్ను మళ్లీ చూడాలంటే కొంత సమయం పడుతుంది అని కృష్ణకు చెప్పారట. ఆయన చెప్పినట్టే తరవాత కృష్ణ సినిమాలు 12 బోల్తా కొట్టాయట. పాడిపంటలు సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నారు కృష్ణ. ఇందులో కొసరాజుతో పాటు ఆత్రేయ, శ్రీశ్రీ, మోదుకూరి జాన్సన్ కూడా రైతు జీవిత నేపథ్యంతో పాటలు వ్రాయటం విశేషం.

కొసరాజు వ్రాసిన ఆడుతూపాడుతూ పాట హోలీ పండుగ సందర్భంలోదే అయినా పాటంతా వ్యవసాయ సంబంధమైన ప్రతీకలతోనే మనోహరంగా సాగుతుంది. ధాటిమీరగా గిత్తలజోడు పోటురంకె వెయ్యాలి, నీ ఒయ్యారం ధాన్యలక్ష్మికి ఒంపుసొంపులు దిద్దాలి, సిగలో చెక్కిన పూలచెండు భూదేవికి హారం కావాలి వంటి చక్కని పంక్తులు ఉంటాయి. మహదేవన్ సంగీతం ఫరవాలేదనిపించినా ఒక రాజేశ్వరరావు, ఘంటసాల వంటి వారి చేతిలో పడి ఉంటే ఈ పాట జాతకం మరోలా ఉండేదనిపిస్తుంది.




కొసరాజు పద్మాలయా వారికి వ్రాసిన మరో మంచి పాట 'కొండమీద వెలసిన సాంబయ్యా కోటికోటి దండాలు నీకయ్యా' పట్నవాసం (1978) సినిమాలో ఉంది. ముందు చెప్పుకున్న 'కొండపై నిండుగా కొలువున్న మాతల్లి', 'కొండదేవతా నిన్ను కొలిచేమమ్మా' పాటలతో కలిపి ఈ కొండదేవర గేయ



సారా కాంట్రాక్టర్లెందరో అధికారులైరి కదరా-
తందానా ఓయ్ తందానా ఓయ్ దేవనందనానా
ప్రభుత్వాల నడిపించే సూత్రధారులైరి కదరా ॥తందా॥
రాజకీయ బ్రోకర్లు బయలుదేరినారే ॥తందా॥

మతభేదముల రెచ్చగొట్టి - హరిహరి
కులతత్వములను రేపెట్టి - హరిహరి
తగవులను ఎగదోసి తన్నుకొని చావమని
బతుకులన్ని వీధిపాలు చేస్తున్నారు
ఒక తాటిపై మనం నడవాలిరా ఉద్రేకములు మరవాలిరా
భళానోయి భాయి తమ్ముడా- భాయి భళానా దాదానా

ప్రతి యువతి ఒక ఉగ్రమూర్తియై
హుంకరించవలెరా ॥తందా॥
మనిషిని మనిషి దోచుకుతిను
దుర్మార్గమాపవలెరా ॥తందా॥
పదరా పదరా పదరా అరె విజయం మనదే కదరా
తూరుపు దిక్కున పొద్దు పొడిచెరా
చీకటి మబ్బులు చెదరెనురా ॥పదరా॥

మనం మనం ఒక కట్టుగ ఉంటే
పిడికిలి బిగించి ముందు నడిస్తే
ఊరూ నాడూ గడగడలాడూ
ఎదురునిల్చు మొనగాడే లేడూ ॥పదరా॥

అరె మన ఓటులతో పదవుల దూరి
మనకు చేటు తలపెట్టేవాళ్లూ
మనం తలచుకున్నామంటే బిళ్లబీటుగా
పడిపోతారు ॥పదరా॥

జనశక్తికి మించినది లేదురా-శ్రమశక్తికి చాటేమి కాదురా
శ్రమ జనశక్తులు ఏకం అయితే
జగత్తు సర్వం దాసోహంరా ॥పదరా॥

త్రయం ఒక్క పద్మాలయా సంస్థకే ఆయన వ్రాయటం ఒక ప్రత్యేకత.


ఈ సంస్థకు కొసరాజు చివరిసారిగా ఈనాడు (1982) సినిమాలో ఒక బుర్రకథ వ్రాసారు.

కొసరాజు వ్రాసిన అనేకమైన బుర్రకథల్తో పోల్చినా కూడా ఈ 'వినరా ఓరి వీర పుత్రుడా నిరుపేదల గాథ' పాట సాహిత్యం ప్రత్యేకంగా ఉంటుంది. సుదీర్ఘమైన ఈ పాటలో మచ్చుకి కొన్ని పంక్తులు చూద్దాం.

ఈ పాట సాహిత్యం ఆరోజు కంటే ఈరోజు పరిస్థితులకు ఇంకా బాగా వర్తించడం గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. కొసరాజు విసుర్లలోని సార్వకాలీనత అవగతమవుతుంది. ఘంటసాల వారి శిష్యుడు జేవీరాఘవులు స్వరరచన కూడా చాలా బాగుంటుంది. రాఘవులుగారికి సత్యం, మహదేవన్, చక్రవర్తి యుగంలో రావలసినంత పేరు రాలేదుగానీ ఆయన ఎన్నో మంచి పాటలు చేసారు. బుర్రకథకు సహజంగా ఉండే శక్తి, తెలుగు జాతీయత తగ్గకుండా అంత పొడుగు పాటనూ మాధుర్య ప్రధానంగా అయన చేసిన విధానం ప్రశంసార్హం.

## 4

ఈ వ్యాసాలలో మనం కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ దర్శకత్వం వహించిన సినిమాల్లోని కొసరాజు పాటల గురించి ఇంతవరకూ ప్రస్తావించుకోలేదు. వీరి భాగస్వామ్యంలో వచ్చిన పాటలు అరు కంటే ఎక్కువ లేవు. విశ్వనాథ్‌గారికి స్వతహాగా ఉన్న మంచి అభిరుచి వల్ల, దర్శకత్వ ప్రతిభ వల్ల అన్నీ బాగుంటాయి. కొన్ని విశేషాలు చూద్దాం.






డీబీఎన్ ఫిలింస్ వారి ప్రైవేటు మాస్టారు (1967) విశ్వనాథ్ దర్శకత్వం వహించిన రెండవ సినిమా. బాల సుబ్రహ్మణ్యం తెలుగులో పాడిన రెండవ సినిమా కూడా.

విశ్వనాథ్ గురువు ఆదుర్తి సుబ్బారావుగారి తేనె మనసులు (1965)లో పని చేసినవారు రచయితగా ముళ్లపూడి, సంగీత దర్శకుడిగా మహదేవన్, నటీ నటవర్గంలో రామ్మోహన్, సుకన్య, కృష్ణ ఈ సినిమాలో కూడా కనబడతారు.

రామ్మోహన్ ఇందులో హీరో. కృష్ణది నెగెటివ్ పాత్ర. రామ్మోహన్, విజయలలితలమీద చిత్రించిన 'ఎక్కడి కెళ్లేవే పిల్లా' కొసరాజు అలవోకగా వ్రాసిన స్టేజి ప్రదర్శన పాట. ఈ పాట సాహిత్యం చూడండి.

పిఠాపురం, సుశీలల గళాల్లో సరదాగా సాగిపోయే ఈ పాటలో అప్పటికే కాస్త లావైపోయిన రామ్మోహన్ కష్టపడి విజయలలితతో సమానంగా డాన్సులు చేయడం ఒక విశేషం. ఒకే సినిమాతో మొదలైన రామ్మోహన్, కృష్ణలలో రామ్మోహన్ మెరుగైన నటుడు, నిలబడతాడని ఆరోజుల్లో అనుకునేవారు. అదుర్తి, బిఎన్ వంటి మేటి దర్శకులతో పనిచేసే అవకాశం రామ్మోహన్‌గారికి వచ్చింది. కానీ ఇద్దరిలో తారాపథం లోకి కృష్ణ మాత్రమే ఎందుకు వెళ్లగలిగారో ఈ సినిమా చూస్తే కొంత అర్థమవుతుంది.

విశ్వనాథ్ తరవాతి సినిమా కలిసొచ్చిన అదృష్టం (1968)లో మొదటిసారి రామారావుతో కలిసి పని చేసారు. ఈ సినిమా నిర్మాత, విజయవాడ లక్ష్మీటాకీస్ అధిపతి, మిద్దే జగన్నాథరావుగారికి ఎన్టీఆర్‌తో ఉన్న పరిచయంవల్ల ఇది సాధ్యపడింది. ఎస్వీయస్ ప్రొడక్షన్స్ అని వేంకటేశ్వరస్వామి పేరు ఈ సంస్థకు పెట్టింది కూడా రామారావుగారే అంటారు. ఇందులో కొసరాజు 'నిన్ను చూడందె నా వలపు ఆరదు' అన్న ఖుషీ నిషా కవ్వాలీ పాట వ్రాసారు.

ఎక్కడికెల్లేవే పిల్లా! ఎక్కడికెల్లేవే
చక్కని బావా పక్కన ఉంటే
తోడుతోడుగా రమ్మనకుండా ॥ఎక్కడి॥

తోడెందుకు బావా? నాకూ జోడెందుకు బావా
కోటి ప్రభలతో వెలుగుతు వున్నా
కోటయసామి ప్రక్కనుండగా ॥తోడెందుకు॥

ప్రక్కదారిని పొయ్యావంటే చిక్కున పడతావే
పిల్లా చిత్తై పోతావే
అప్పుడైన నువు నన్ను దలచుకొని ఆవురుమంటావే
పిల్లా బావురుమంటావే
నీ టక్కుటమారం మాటలకు నే తత్తరపోనయ్యో
బిత్తరపోనయ్యో బావా
టక్కుటమారం మాటలకు నే తత్తరపోనయ్యో
బిత్తరపోనయ్యో
అల్లాటప్పా దాన్నిగాను నా అంతు తెలియవయ్యో
బావా గంతులెందుకయ్యా ॥ఎక్కడి॥

మరదలుపిల్లని ముద్దుముద్దుగా
సరసమాడినానే పిల్లా వరస గలిపినానే
కాదు కూడదని కసిరావంటే
డల్లైపోతానే పిల్లా డల్లైపోతానే
డాబులు మానీ తగ్గావంటే ఒంటిగ పోలేనూ
జంట పోతానూ...
అల్లరి మానీ అదుపులో ఉంటే నీ దాన్నవుతానూ
నీతో నేస్తం చేస్తానూ ॥ఎక్కడి॥


5

నాకు తెలుగు సినిమాల్లో శివుడి పాత్ర అంటే బాలయ్యే గుర్తుకొస్తాడు అన్నాడొక మిత్రుడు ఒకసారి.



ఆ తరంవారికి బాలయ్యంటే బాలయ్యే, నందమూరి బాలకృష్ణ కాదు. *భక్తకన్నప్ప* సినిమా చూసినవారు కన్నప్పగా వేసిన కృష్ణంరాజుతో పాటు శివుడిగా వేసిన బాలయ్యను మరచిపోలేరు.

ఇంజనీరుగా పట్టభద్రుడై, హీరోగా చిత్రసీమ




లో ప్రవేశించి, కారెక్టర్ నటుడిగా సాంఘికాలతో పాటు పౌరాణికాల్లో, చారిత్రకాల్లో గుర్తుండిపోయే ఎన్నో పాత్రలు ధరించిన మన్నవ బాలయ్య అమృతా ఫిలింస్ అన్న సంస్థ స్థాపించి మంచి, విజయవంతమైన సినిమాలు నిర్మించారు. ఆయన తన సినిమాలకు చాలాసార్లు కథ తనే సమకూర్చేవారు. కె. విశ్వనాథ్, రాజేశ్వరరావు, ఎమ్మెస్ విశ్వనాథం వంటి గొప్ప కళాకారులు ఆయన సినిమాలకు పనిచేసారు. అమృతా పిలింస్ వారి చాలా సినిమాలలో కృష్ణ కథానాయకుడిగా చేసారు.

అమృతా పిలింస్ మొదటి రెండు సినిమాలు చెల్లెలి కాపురం (1971), నేరము-శిక్ష (1973) విశ్వనాథ్ దర్శకత్వంలోనే వచ్చాయి. చెల్లెలి కాపురం సినిమాలో 'బలే బలే మా అన్నయ్యా బంగారంలాంటన్నయ్య' అన్న అన్నాచెల్లెళ్ల సెంటిమెంట్ పాట కొసరాజు వ్రాసారు. ఇది కాకుండా నేరము-శిక్షలోని 'రాముని బంటునిరా' అన్న పాట సాహిత్యం చూద్దాం.

నేరం, పశ్చాత్తాపం, ప్రాయశ్చిత్తం, శిక్ష అంశాలుగా తీసిన ఉత్తమశ్రేణి చిత్రం నేరము-శిక్ష.

డోస్టొయెవ్స్కి ప్రఖ్యాత నవల 'క్రైమ్ అండ్ పనిష్మెంట్' ఇదే అంశాలతో ఉన్నా కథలో పెద్దగా పోలిక లేదు.

తాను చేసిన తప్పుకు బలైపోయిన మనుషుల జీవితాలను గురించి తెలిసి పశ్చాత్తప్త హృదయంతో, మారువేషంలో వారి జీవితాలలో ప్రవేశించి పరిస్థితిని చక్కదిద్దిన పాత్ర కథానాయకుడిది (కృష్ణ).



జై రామచంద్రకీ జై
రామునీ బంటునురా సీతారామును బంటునురా!

దిక్కుల కాంతులు పిక్కటిల్లగా
గుప్పున కన్నుల నిప్పులు రాలగ
బర బర బర బర అంబర వీధిని
వాలమె దిప్పుచు వచ్చినాడురా ॥రాముని॥

ఇక్కడ వున్నాడొక రావణుడు
నక్కలాగ పొంచున్నాడు గుంట
నక్కలాగ పొంచున్నాడు
వాడిని పట్టి నేలకు కొట్టి
కండలు కోసి, గుండెలు చీల్చి
కాకుల కెగరేస్తాడు వీడు ॥రాముని॥

పిచ్చివాడిని నేనురా మదపిచ్చివాడను కానురా
చచ్చుపుచ్చు లోకానికి చదువు చెప్పేవాడ్నిరా
పచ్చపచ్చని కాపురాలకు చిచ్చు పెట్టే వాళ్ల మెడకు
ఉచ్చులాంటివాడ్నిరా కార్చిచ్చులాంటివాడ్నిరా ॥రాముని॥

అమ్మా! సీతమ్మా! ఆ రాముడు పంపగ వచ్చానమ్మా
రఘురాముడు పంపగ వచ్చానమ్మా!
నీ కష్టాలన్నీ కడతేరే ఆ మంచిరోజు వచ్చేనమ్మా
అమ్మా! సీతమ్మా! ఈ రక్కసి బాధల నుక్కడింప
నీ రక్షణకై నే వచ్చానమ్మా... ॥రాముని॥

పిచ్చివాడిలాగా వేషంవేసి రాముని బంటు ఆంజనేయుడిని నేనంటూ గంతులు వేస్తూ ఈ పాటలో కృష్ణ హుషారుగా బాగా చేసారు.

వి. శాంతారాం తీసిన హిందీ కళాఖండం నవరంగ్ సినిమాలోని 'జారె హట్ నట్ ఖట్' పాట పల్లవి ముందు వచ్చే 'అటక్ అటక్ ఝుట్ పట్ పన్ ఘుట్ పర్ చటక్ మటక్ ఏక్ నార్ నవేలీ' అన్న త్వరితగతిని పలికే మాటలతో మొదలవుతుంది. ఇప్పటి రాప్ సంగీతంలా అన్నమాట. ఈ పద్ధతిని 'రాముని బంటునిరా' పాటలో మొదట్లో వాడుకున్నారు. మహదేవన్ స్వర సారథ్యంలో బాలూ బాగా పాడిన ఈ పాట విశ్వనాథ్ గారికి కొసరాజు వ్రాసిన పాటలలో ఉత్తమంగా ఉంటుంది.

ఇవికాక విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన కాలం మారింది, జీవనజ్యోతి సినిమాల్లో కొసరాజు పాటలున్నాయి. కాలంమారింది (1972)లో 'ఏమిటయ్యా సరసాలు' పాట యువజంట చంద్రమోహన్, గీతాంజలి మీద చిత్రీకరించబడి, రాజేశ్వరరావు సంగీతంలో, యల్లార్ ఈశ్వరి, బాలుల హుషారు కంఠాలలో చాలా బాగుంటుంది.

## 6

క్రితంసారి చూసిన వి.రామచంద్రరావులాగా కృష్ణతో ఎక్కువ సినిమాలు తీసిన దర్శకులలో పీసీ రెడ్డి (పందిళ్లపల్లి చంద్రశేఖరరెడ్డి), కేయస్సార్ దాస్ (కొండా సుబ్బరామదాస్) అగ్రగణ్యులు. పీసీ రెడ్డి ఇల్లు-ఇల్లాలు, కొత్తకాపురం, పైన చూసిన పాడిపంటలు, పట్నవాసం వంటి విజయాలు సాధించిన, పల్లె నేపథ్యపు సినిమాలు తీసారు. క్రైమ్, యాక్షన్ అనగానే అభిమానులకు కెఎస్ఆర్ దాస్ గుర్తుకొస్తారు.

నేరము-శిక్ష తరవాత కృష్ణతో అమృత ఫిలిస్ పతాకంమీద బాలయ్య నిర్మించిన ఈనాటి బంధమే








నాటిదో (1977) కేయస్సార్ దాస్ దర్శకత్వంలోనే తీయబడింది.

ఇది కూడా కథాబలం ఉన్న సినిమా. మామూలు క్రైమ్ సినిమా కాదు. రౌడీగా మొదలై, యజమాని ఆడిన నాటకంలో పావులాగా మారి, ఒక అమాయకు రాలిని పెళ్లి చేసుకుని ఆమెకు అన్యాయం చెయ్యలేక సతమతమయ్యే పాత్ర కృష్ణది. తన శైలికి భిన్నంగా ఉన్న కథను, ఆలుమగల సున్నితమైన సన్నివేశాలను కూడా కేయస్సార్ దాస్ చాలా అందంగా తీశారు. జయప్రద ముగ్ధ సౌందర్యం ఈ సినిమాలో ఆయన తెరకెక్కించిన విధానం అద్వితీయం.

ఈ సినిమాకుగానూ కొసరాజు 'అర్రెర్రెర్రె గోతిలో పడ్డాడే' అన్న ఆకతాయి ఆటపట్టింపు పాటనూ, 'నారసింహుడు వచ్చెనూ అందాల నారసింహుడు వచ్చెనూ' అన్న వీథిభాగోతం పాటనూ వ్రాసారు. రెండూ కృష్ణ మీద చిత్రించబడ్డాయి. అందాలా నారసింహుడు అన్నమాటలో విరోధాభాసం గమనార్హం.

ఇవికాక అల్లు రామలింగయ్యమీద చిత్రించబడ్డ మారింది జాతకం పాట సాహిత్యం చూద్దాం.

సింహగిరి వెంకట సుబ్బయ్య (అల్లు రామలింగయ్య) ఒక కుగ్రామంలో కోళ్లు అమ్ముకుని భార్య, కూతురుతో జీవిస్తుంటాడు. ఊళ్లో అందరూ అతన్ని కోళ్ల వెంకయ్య అనే పిలుస్తారు. ఒకరోజు ఆ ఊరి శాస్త్రిగారు కనిపించి మీ సింహగిరివారు ఒకప్పుడు జమీందారులు, ఈమధ్య మీ వంశ చరిత్ర అచ్చేసారు, మీరు చితికిపోయి ఇలా అయిపోయారని చెబుతాడు.

ఆమాటతో వెంకయ్య కోళ్లబుట్ట కాస్తా పారేసి జట్కాలో ఇంటికొస్తాడు. జమీందారీ హోదా వెలగబొయ్యటం ప్రారంభిస్తాడు. ఈ సమయంలోనే ఒక దొంగ జమీందారు (కృష్ణ) అతని కూతురు (జయప్రద) ను పెళ్లి చేసుకుంటానంటూ వస్తాడు. ఈ నేపథ్యంలో వెంకయ్య అప్పులవాళ్లతో గప్పాలు కొడుతూ పాడేపాట 'మారింది జాతకం'.

వినోదంగా సాగే ఈ పాట మనం ఇంతకు ముందు చూసిన కొసరాజు గేయం 'ఎల్లి నాతో సరస మాడేనూ' గుర్తు తెస్తుంది.



*మారింది జాతకం మారింది మారాజయోగం పట్టిందీ*
*మాలక్ష్మి వచ్చింది మమ్ముద్ధరించింది*
*మా యింటికే గొప్ప తెచ్చిందీ ॥మారింది॥*

*మా తాత ఏనుగు ఎక్కాడూ*
*మీసంపై చెయ్యేసి నిక్కాడు*
*మామూలు మీసంగాదు*
*బారెడు మీసంపై చెయ్యేసి నిక్కాడు*
*ఈనాటికీ మనవడొచ్చాడూ*
*వంశానికే వన్నె తెచ్చాడూ ॥మారింది॥*

*కోళ్లెంకయ్యని కూతలు కూసినోళ్లూ*
*ఈదుల్లో ఎద్దేవా చేసినోళ్లూ*
*నా డబ్బు చూసి గుటకలేస్తారూ*
*నా పల్లకీ రేపు మోస్తారూ*
*ఓహో భింభిం ఓహో భింభిం*
*ఓహో ఓహో భింభిం ॥మారింది॥)*



## 7

అమృతా ఫిలింస్ కృష్ణతో తీసిన సినిమాల్లో సూపర్ హిట్ చిత్రం చుట్టాలున్నారు జాగ్రత్త (1980). పైన చూసిన అమృతా ఫిలిమ్స్ సినిమాలకు ఆలోచింపజేసే కథలు సమకూర్చిన బాలయ్య ఈ సినిమాకు అచ్చమైన మాస్ మసాలా కథ వ్రాసుకున్నారు. కృష్ణ ద్విపాత్రాభినయం వల్ల అభిమానులకు రెట్టింపు సంబరం కలిగించిన సినిమా ఇది. ఇప్పటి టీవీ భాషలో చెప్పాలంటే డబల్ ధమాకా!

ఇందులో హీరో హీరోయిన్లు విలన్ల భరతంపట్టే ‘చిక్కావులేరా నా కొండె’ అన్న పాట కొసరాజు వ్రాసిందే.

అది అలా వుంచితే ఈ సినిమాకు కొసరాజు వ్రాసిన రెండో పాట ‘అపనా తనామనా అందరికీ దండాలన్నా’ సూపర్ హిట్ అయ్యింది. ఇది వచ్చినపుడు జనం తెరమీదకు డబ్బులు విసిరేవారని ఆరోజుల్లో చెప్పుకునేవారు. ఈ పాట గురించి కొసరాజు తన ఆత్మకథలో కూడా గుర్తు చేసుకున్నారు.

పాట ఎలాగైనా హిట్ అవ్వాలని నిర్మాత బాలయ్య కొసరాజుతో సంగీత దర్శకుడు ఎం.ఎస్. విశ్వనాథంతో చెప్పారట. ఎన్ని ట్యూన్లు చెప్పినా బాలయ్యకు నచ్చక పోవడంతో కొసరాజుకు ఒక ఆలోచన వచ్చి నా పాత హిట్ పాటలను మూడింటిని తీసుకుని ఆ బాణీలలో పాట చరణాలు వ్రాస్తాను, మీకు నచ్చుతుందేమో చూడమని వ్రాసుకొచ్చారట. పల్లవి తెలుగు దేశంలో ఎప్పటినుండో ప్రచారంలో వున్న ‘అపనాతనా మనా మారోరే బైరన్నా’ నుంచి తీసుకుని వ్రాసారట.

సాహిత్యం పరిశీలిస్తే మొదటి చరణం ఏరువాకా సాగరో, రెండో చరణం జేబులో బొమ్మ, మూడో చరణం నందామయా గురుడ నందామయా బాణీలకు అనుగుణంగా వ్రాసినట్టు తెలుస్తుంది. తాగుబోతు పాటకు సరిపోయే అసంగతపు మెట్ట వేదాంతంలా పైకి కనబడ్డా మూడు చరణాలు మూడు విషయాలు చెబుతాయి ఎక్కడ ఏం జరిగినా మనకు అనవసరం, మన ఇష్టం వచ్చినది మనం చేద్దాం, మంచికెట్లాగూ రోజులుకాదు, అని. నందామయా గురుడ నందామయా పాటకు పాతికేళ్ల ముందు వ్రాసిన చరణాలతో ఈ పాట మూడో చరణం పోలిస్తే ఎంత బాగా అతికిందో తెలుస్తుంది.

అపన్నా తన్నా మన్నా అందరికి దండాలన్నా
తాగినోడి నోట నిజం తన్నుకొని వస్తాదన్నా ॥అపన్నా॥
ఏలేవాడి ఎద్దు బోయినా - కాసేవాడి కన్ను బోయినా
నీకూ నాకూ తరుగేముంది
లోకంతో యిక పని ఏముంది
ఉన్నమాటా అన్నారోరన్నో చిన్నన్న
నేనన్న మాటా ఔననరోరన్నో చిన్నన్న ॥అపన్నా॥
నీవు మునిగినది గంగే గదరా
నేను మెచ్చినది రంభే గదరా
కాదని ఎవ్వరు వాదమాడినా
ఖండ ఖండములు చేద్దాం పదరా
చూసుకో రాజా నా తడాఖ
యేదో చూపుతా రాజా ॥అపన్నా॥
కల్ల నిజమవుతుంది బూతు నీతవుతుంది
దేశమే కల్లోలమవుతుందయా
వేషాలు మార్చేటి మోసగాళ్లందర్నీ
కనిపెట్టడం కష్టమవుతుందయా
నమ్మాలిరా బాబు నమ్మాలిరా
గురుడు చెప్పిన మాట నమ్మాలిరా
ఈ గురుడు చెప్పినమాట నమ్మాలిరా ॥అపన్నా॥



పల్లవికి మూలమైన 'అపనాతనామనా మారోరె భైరన్నా' మూలాలు పరిశీలిస్తే ఘంటసాల బలరామయ్యగారి ముగ్గురు మరాఠీలు సినిమాలో (1946) కస్తూరి శివరావు పాడిన పాడిన పాటలో ఈ పంక్తులు కనబడతాయి. దానికంటే ఇంకా ముందే ప్రజల్లో ఇది బాగా నలిగిన పల్లవి. ద్వారం వేంకటస్వామి నాయుడి గారి కచేరీల్లో జానపదాల మధ్యలో ఈ పాట ఉండేదని ఆన్‌లైన్‌లో కర్లపాలెం హనుమంతరావుగారని ఒక బ్లాగరి వ్రాసారు.

'రజనీ భావతరంగాలు' వ్యాసాలలో లలిత సంగీత దిగ్గంతి, ఆధునిక వాగ్గేయకారుడు బాలాంత్రపు రజనీకాంతరావుగారు ఈ పల్లవి గురించి ఆసక్తిగొలిపే విషయాలు చెప్పారట. అప్పన్న, భైరన్న అన్న తాగుబోతులిద్దరు మాట్లాడుకుంటూ ఒకరు అప్పన్నా తన్ననా మాననా అడిగితే మారోరె భైరన్నా (కొట్టరా కొట్టు భైరన్నా) అని రెండోవాడు చెప్పాడనేది ఒక సరదా కథ.

అప్నా తన్ న మాన్ నా మరోరే భయ్ రెహ్ నా (నీ శరీరాన్ని నమ్మకు, చనిపోయిన వారికుండే ప్రశాంతతను చేరుకో) అన్న వేదాంత పరమైన అర్థం మరోటి.

ఈ పాటంతా పల్లవి, చరణాలతో సహా కొసరాజు పాడి వినిపిస్తే బాలయ్యకు బాగా నచ్చిందట. ఎమ్మెస్ విశ్వనాథం దీన్ని ఏరకంగానూ నేను మార్చవలసిన అవసరం లేదని, సహాయకుడు విజయా కృష్ణమూర్తిని పిలిచి కొసరాజు పాడినది యథాతథంగా స్వరాలు వ్రాసుకొమ్మని చెప్పారట. సినిమా విడుదలైన తరవాత చాలా రోజులు ఎక్కడా చూసినా ఈ పాటే వినబడేదని కొసరాజు తన ఆత్మకథలో వ్రాసుకున్నారు. నా చిన్నతనంలో ఇది ప్రత్యక్షంగా నేను చూసిన విషయం.

బాలయ్య కృష్ణతో తీసిన కిరాయి అల్లుడు (1984) సినిమాలో 'పొన్నవాహనుడు వచ్చెనూ' అన్న మంచి పాట కూడా కొసరాజు వ్రాసారు. ఇవిగాక తనే హీరోగా బాలయ్య తీసుకున్న అన్నదమ్ముల కథ, ప్రేమ-పగ సినిమాలకు కూడా కొసరాజు పాటలు వ్రాసారు.

(సశేషం)



శ్రీ అట్లూరి & జలపతి

# ఆయనొక్కరే కాపాడాలి!

ఇటీవల కాలంలో భారతీయ సినిమా వ్యాపార లెక్కలను పూర్తిగా మార్చేసిన దర్శకుడు రాజమౌళి. దేశమంతా హిందీ సినిమాలే భారీ వసూళ్లు, రికార్డులు నెలకొల్పడం దశాబ్దాలుగా చూశాం. అప్పుడప్పుడు



రజినీకాంత్, శంకర్ సినిమాలు బాలీవుడ్ సినిమాలకు ధీటుగా మెరిసేవి. కానీ ఒక తెలుగు సినిమా అన్ని భాషల అంతరాలను చెరపడం అనేది బాహుబలితో చూశాం. ఆ చిత్రం ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. దార్శనికుడు రాజమౌళి వల్లే సాధ్యమైంది.

ఒక కేవీ రెడ్డిలా, ఒక కె.విశ్వనాథ్‌లా, ఒక రామ్ గోపాల్‌వర్మలా తెలుగు సినిమాకి మరుపురాని క్లాసిక్స్ రాజమౌళి అందించలేదు కానీ వారిలాగే తెలుగు సినిమావైపు అన్ని భాషలవారు చూసేలా చేశారు. ఏమో భవిష్యత్ తరానికి మగధీర, ఈగ, బాహుబలి క్లాసిక్స్ అవుతాయేమో. ఏ రకంగా చూసినా ఎస్.ఎస్. రాజమౌళి ఇప్పుడు దేశంలోనే నంబర్ వన్ డైరెక్టర్.

అయితే, కరోనాకి ముందు ఎవరు ఎంత పెద్ద విజయాలు ఇచ్చినా అవి ఇప్పుడు లెక్కలోకి రావు. కరోనా అనంతర కాలంలో కలెక్షన్లు వేరు. ఇప్పుడు థియేటర్లలోకి జనాలను ఎవరు రప్పిస్తే వారే మొనగాళ్లు.

ప్రపంచవ్యాప్తంగా థియేటర్ల వ్యవస్థ కుదేలై పోయింది. తెలుగునాట కొంతమేరకు పరిస్థితి గాడిలో పడింది. కానీ, ఉత్తర భారతదేశంలో థియేటర్లు ఇటీవలే తిరిగి ప్రారంభం అయ్యాయి. ఇప్పటివరకు ఏ బాలీవుడ్ చిత్రం కూడా జనాల్ని థియేటర్లకు రప్పించలేకపోయింది. కాబట్టే రాజమౌళి వైపు అందరి



చూపులున్నాయి. బాలీవుడ్ మార్కెట్‌ని కూడా గాడిలో పెట్టె గలిగే సత్తా రాజమౌళికి ఉందని అక్కడి థియేటర్ల ఓనర్లు నమ్ముతున్నారనేది నిజం. లేదంటే, ఒక పెద్ద మల్టిప్లెక్స్ కంపెనీ తమ బ్రాండ్ పేరుని ఆర్ ఆర్ ఆర్ సినిమా కోసం మార్చుకుంటుంది చెప్పండి.

ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి తీసిన *ఆర్‌ఆర్‌ఆర్* జనవరి 7, 2022న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ సినిమా విడుదలని పురస్కరించుకొని పీవీఆర్ మల్టిప్లెక్స్ తన పేరును 'పీవీఆర్ఆర్ఆర్'గా మార్చుకొంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మల్టిప్లెక్స్‌ల వద్ద కొత్త లోగో ఉంటుంది. మార్కెటింగ్‌పరంగా ఇది వినూత్న పంథా. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ సినిమాకి ఇలాంటి గౌరవం దక్కలేదు. కేవలం రాజ మౌళి పేరుకున్న విలువ, క్రేజ్, ఆయన తీసే సినిమాలపై ఉన్న నమ్మకం వల్లే ఈ బ్రాండింగ్ జరిగింది.

దీపావళి కానుకగా అక్షయ్‌కుమార్ నటించిన *సూర్యవంశీ* విడుదలైంది. సల్మాన్‌ఖాన్ ఒక అతిథి పాత్ర పోషిస్తున్న *అంతిమ్*, రణ్‌వీర్‌సింగ్ హీరోగా రూపొందిన *83*, షాహిద్‌కపూర్ హీరోగా తెరకెక్కిన *జెర్సీ*, అలియా భట్ హీరోయిన్‌గా సంజయ్ లీలా భన్సాలీ తీస్తున్న *గంగూబాయి* వంటి బడా హిందీ సినిమాలన్నీ రాజమౌళి *ఆర్ ఆర్ ఆర్* కన్నా ముందే రెండు నెలల్లో థియేటర్లలో విడుదల కానున్నాయి. కానీ, ఈ హిందీ చిత్రాలతో పీవీఆర్ సంస్థ అలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదు. బడా బాలీవుడ్ హీరోలు కూడా జనాలని థియేటర్ల వైపు తీసుకొస్తారని నమ్మకం పీవీఆర్‌కే కాదు ఏ డిస్ట్రిబ్యూటర్‌కీ లేదు. థియేటర్లకు పునర్ వైభవం తెచ్చే సత్తా ఒక్క రాజమౌళికి ఉందని భావిస్తున్నారు ట్రేడ్ పండితులు. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీ కూడా తమ పరిశ్రమని కాపాడే రక్షకుడు రాజమౌళినే అని భావిస్తున్నట్లు కనిపిస్తోంది.

*ఆర్‌ఆర్‌ఆర్* సినిమాలో హీరోలుగా నటిస్తున్నారు ఎన్టీఆర్, రామ్‌చరణ్. ఇద్దరూ అగ్రకథానాయకులే. కానీ, ఎన్టీఆర్, చరణ్ తెలుగునాట పెద్ద హీరోలన్నా



మాటే నిజమే అయినా హిందీ మార్కెట్లో వారికి అంత పేరు లేదు. మరి ఈ సినిమాపై ఇంత అంచనాలు ఎందుకున్నాయి? దానికి ఒకేఒక్క కారణం... రాజ మౌళి బాహుబలి చిత్రాలతో సృష్టించిన మాయాజాలం.

బాహుబలి మొదటిభాగం కన్నా రెండోభాగం బాక్సాఫీస్ వద్ద పెద్ద చరిత్ర సృష్టించింది. ఈరోజు దేశంలో రాజమౌళి తెలియని ప్రేక్షకులు లేరు. ఆయనకి హీరోలకు మించి క్రేజ్ దక్కింది హిందీ మార్కెట్‌లో. అందుకే, *ఆర్‌ఆర్‌ఆర్* సినిమా తెలుగేతర థియేటర్ హక్కులను దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలకు అమ్మారు. ఇది ఏ బాలీవుడ్ అగ్ర హీరో చిత్రానికి కూడా ఇప్పటివరకు సాధ్యం కాలేదు. మరి అంత మొత్తం ఈ కరోనాకాలంలో రావాలంటే... కళ్లు చెదిరే ఓపెనింగ్ రావాలి. ఇటీవల విడుదలైన టీజర్ చూసిన తర్వాత అందరికి నమ్మకం కలిగింది. మరోసారి బాహుబలి రేంజ్‌లోనే రాజమౌళి సినిమాకి దేశమంతా భారీ ఓపెనింగ్ వస్తుందని అనుకునేలా చేసింది టీజర్.

ప్రస్తుతం తెలుగులో అనేక పాన్ ఇండియా చిత్రాలు రూపొందుతున్నాయి. కానీ, ప్రభాస్ నటిస్తోన్న *రాధేశ్యామ్*, రాజమౌళి రూపొందిస్తోన్న *ఆర్‌ఆర్‌ఆర్* చిత్రానికి తప్ప మిగతా ఏ పాన్ ఇండియా చిత్రాలకు క్రేజ్ లేదు. రాజమౌళి మళ్లీ భారీ విజయం కొడితే...




మిగతా తెలుగు చిత్రాలకు కూడా లాభం కలుగుతుంది.

### ఆర్ఆర్ఆర్ లో ఏముంది?

ఇది ఒక కాల్పనిక కథ. తెలుగునాట గొప్ప స్వాతంత్ర సమరయోధులుగా పేరొందిన అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్‌ల మధ్య స్నేహం ఉందనే ఊహతో రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ రాసిన కథ ఇది. వాస్తవానికి, వారి మధ్య స్నేహం లేదు. అల్లూరి మన్యం (ఆంధ్రా) ప్రాంతంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి స్వేచ్ఛకోసం అసువులు బాసిన మహా యోధుడు. కొమరం భీమ్ 'జల్ జంగిల్ జమీన్' అంటూ ఆదిలాబాద్ అడవుల్లో (తెలంగాణ) పోరాటం చేసిన వీరుడు. కొమరం భీమ్ నిజాం రాజులకు వ్యతిరేకంగా పోరాడారు. కానీ, వీరిద్దరి చరిత్రలో కొన్ని పేజీలు మిస్ అయ్యాయి. 1920లలో వీరు కొన్నాళ్ల పాటు ఎక్కడికి వెళ్లారు అనేది చరిత్రకారులు ఇత మిద్దంగా చెప్పలేకపోయారు. ఆ 'గ్యాప్'లో ఏమి జరిగి ఉంటుందో రాజమౌళి ఊహించి ఈ సినిమా తీశారు.

అంటే, ఇది నిజంగా జీవించిన ఇద్దరి యోధుల కాల్పనిక కథ.



### తెలుగు యోధుల కథ అందరికి కనెక్ట్ అవుతుందా?

మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తప్ప ఈ ఇద్దరి యోధుల గురించి ఎక్కువగా ప్రచారం లేదు. ఇతర రాష్ట్రాల పాఠ్యపుస్తకాల్లో కూడా వీరి ప్రస్తావన నామమాత్రం. దేశమంతా తెలిసిన ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్‌సింగ్ వంటి వారి కథలు తీయడం వేరు, తెలుగువారికే తెలిసిన ఇద్దరి యోధుల గురించి పాన్ ఇండియా మార్కెట్ కోసం తీయడం కరెక్టేనా? ఇది అన్ని భాషల వారికి కనెక్ట్ అవుతుందా అన్న ప్రశ్నలు అందరిలో ఉన్నాయి. వీటికి రాజమౌళి జవాబు ఇచ్చారు.

"నేను ఇది తెలుగు సినిమా. ఇది హిందీ సినిమా. ఇది తమిళ సినిమా... అంటూ ఆలోచించడం మానేశాను. నా కథలు యూనివర్సల్‌గా ఉంటాయి. నేను ఇప్పుడు భారతీయ సినిమాలు తీస్తున్నాను. నా పరిధి దేశమంతా. అలాగే నటులను కూడా హిందీ నటులు, దక్షిణాది నటులు అని ఎంచుకోను. ఆ పాత్రకు ఎవరు బాగుంటారు అని భావిస్తానో వారిని తీసుకుంటా. ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లను ఎంచుకొంది అందుకే. అజయ్ దేవగన్, అలియా భట్‌లు ఆ పాత్రలకు నప్పుతారనే తీసుకున్నాను."

ఇది రాజమౌళి సమాధానం.

### పాన్ ఇండియా కాదు ఇండియన్ మూవీ

ఒక విధంగా చెప్పాలంటే తన చిత్రాలు పాన్ ఇండియా చిత్రాలు కాదు. ఇండియన్ మూవీస్ అని ఖరాఖండిగా చెప్తున్నారు. అందరికి అర్థం అవుతాయి. భాష అంతరాలు అధిగమించిన దర్శకుడు ఆయన. తన కథనం, తన శక్తిపై ఆయనకు అపార నమ్మకం. ఆ ధైర్యమే రాజమౌళిని ఇప్పుడు ఇంత పెద్ద దర్శకుడిని చేసింది. అందుకే వందల కోట్లతో సినిమాలు తీస్తున్నారు. అంతకుమించి వ్యాపారం అవుతోంది.

2022లో భారతీయ సినిమా వ్యాపారం మళ్లీ వైభవం చూడాలంటే రాజమౌళి వల్లే సాధ్యం అన్నది ఇప్పుడు అందరి మాట. అది నిజం అవుతుందా అనేది చూడాలి.

*Dear TANA Members,*

***Please visit http://matrimony.tana.org, for the new registrations. We encourage our single members to enroll and all others to share this information with their family and friends. We are excited and hoping this initiative leads to many success stories. TANA Matrimonial website not only allows our users to search for a future life partner but also offers a parenting network for families to interact with each other.***



UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

## 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

2 ~~Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io